


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 28-02-2020 VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 148 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## చంద్రబాబు పర్యటనపై
# ప్రజాసంఘాల ఆందోళన

- నాలుగు గంటల పాటు కారులో నుంచి కదలని వైనం
- విశాఖ ఎయిర్‌పోర్టులో చంద్రబాబు నిర్బంధం



విశాఖ సిటీ: తీవ్ర ఉద్రిక్తతల మధ్య టీడీపీ అధినేత చంద్రబాబును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 151 సెక్షన్ కింద చంద్రబాబును అదుపులోకి తీసుకుని విమానాశ్రయంలోని వీఐపీ లాంజ్‌లోకి తరలించారు.

పరిస్థితులు అదుపులోకి వచ్చేంత వరకు ఆయన్ను నిర్బంధంలోనే ఉంచాలని పోలీసులు యోచిస్తున్నారు. ఆయనతో పాటు ఉన్న టీడీపీ నేతలను, కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. గురువారం ఉదయం నుంచి ఎయిర్‌పోర్టు వద్ద హైడ్రామా చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ప్రజా చైతన్య యాత్రలో భాగంగా చంద్రబాబు విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున స్వాగతం పలికేందుకు తరలివచ్చారు. మరోవైపు వైసీపీ శ్రేణులు కూడా తరలివచ్చి చంద్రబాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో ఇరు పార్టీల కార్యకర్తలు, నేతల నినాదాలతో వాతావరణ ఒక్కసారిగా వేడెక్కింది. చంద్రబాబు కాన్వాయ్‌పై కోడిగుడ్లు, టమోటాలతో వైసీపీ కార్యకర్తలు దాడికి తెగబడ్డారు. కొన్ని గంటల పాటు చంద్రబాబు వాహనంలోనే ఉండి పోయారు. నాటకీయ పరిణామాల మధ్య చంద్రబాబును అదుపులోకి తీసుకున్నారు.

ఇది శాంతి భద్రతల వైఫల్యం కాదా?, పోలీసులు ఏం సమాధానం చెబుతారు?, ఇవాళ ఎంత సమయమైనా.. విశాఖలో పర్యటన కొనసాగించి తీరుతా. ఎయిర్‌పోర్టు ముందు వైసీపీ గూండాలు గుమికూడితే.. ఏమీ చేయలేక పోలీసులు చేతులెత్తేస్తారా?, ఎట్టి పరిస్థితుల్లోనూ యాత్ర కొనసాగిస్తా. నన్ను ఎన్‌కౌంటర్ చేసినా వెనక్కి తగ్గను అని చంద్రబాబు స్పష్టం చేశారు.

## కర్నూలులో హైకోర్టు ఏర్పాటుకు
# కేంద్ర అనుమతి కోరాం

- త్వరలోనే సానుకూల ప్రకటన రావచ్చు
- సీఎం జగన్ మోహన్ రెడ్డి
- కృతజ్ఞతలు తెలిపిన యంపీ టీజీ వెంకటేష్



కర్నూలు: న్యాయరాజధానిగా కర్నూలును ఏర్పాటు చేస్తూ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి బీజేపీ నేత, ఎంపీ టీజీ వెంకటేశ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గురువారం ఓర్వకల్లు ఎయిర్‌పోర్టులో సీఎం జగన్, ఎంపీ టీజీ వెంకటేశ్‌ల మధ్య ఆసక్తికర చర్చ జరిగింది. తమకు రావాల్సిన హైకోర్టు ఎంతవరకు వచ్చిందని సీఎంను ఎంపీ కోరగా.. హైకోర్టు కర్నూలులో ఏర్పాటుకు కేంద్రం అనుమతి కోరామని, నివేదిక కూడా పంపించామని సీఎం జగన్ వివరించారు. రాయలసీమ డిక్లరేషన్‌లో, బీజేపీ మేనిఫెస్టోలో హైకోర్టు అంశం ఉండటంతో కేంద్రం నుంచి త్వరలోనే సానుకూల ప్రకటన రావచ్చని సీఎం జగన్‌తో ఎంపీ టీజీ వెంకటేశ్ పేర్కొన్నారు. కర్నూలులోని దిన్నెదేవరపాడులో జరిగిన పత్తికొండ ఎమ్మెల్యే కె.శ్రీదేవి కుమారుడి వివాహ వేడుకకు సీఎం జగన్ హాజరై నూతన తరువాయి 2లో..

### పబ్లిసిటీ కోసమే బాబు డ్రామా



విశాఖ సిటీ: ఉత్తరాంధ్ర ప్రజలను టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అవమానిస్తున్నారని పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పబ్లిసిటీ కోసమే చంద్రబాబు డ్రామాలు చేస్తున్నారని, ఎల్లో మీడియాతో విశాఖపై తరువాయి 2లో..

### అమరావతి తప్ప రాష్ట్రాభివృద్ధి అక్కరలేదు



విశాఖ సిటీ: ఇక ఎమ్మెల్యే గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ.. చంద్రబాబు ఉత్తరాంధ్ర ద్రోహి అని, ఆయనకు అమరావతి తప్ప రాష్ట్రాభివృద్ధి అవసరం లేదని ధ్వజమెత్తారు. ఇక బాబుపై ప్రజాగ్రహం పెల్లుబికిందని అందుకే ఎయిర్‌పోర్టులో బాబును ప్రజలు అడ్డుకున్నారని తరువాయి 2లో..

## రూ.2 వేల నోటు చెలామణిలోనే ఉంటుంది

- పుకార్లు నమ్మవద్దు
- కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్



న్యూఢిల్లీ: 2 వేల రూపాయల నోటు కనుమరుగు కానుందన్న వార్తలపై కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. 2 వేల రూపాయల నోట్ల జారీని నిలిపి వేయాల్సిందిగా బ్యాంకులకు తాము ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని స్పష్టం చేశారు. వివిధ ప్రభుత్వ బ్యాంకుల ముఖ్య అధికారులతో జరిగిన ఒక సమావేశంలో నిర్మలా సీతారామన్ ఈ వివరణ ఇచ్చారు. తనకు తెలిసినంతవరకు బ్యాంకులకు అలాంటి ఆదేశాలేవీ ఇవ్వలేదంటూ 2 వేల నోట్లకు సంబంధించి జరుగుతున్న పుకార్లను కొట్టి పారేశారు. 2 వేల రూపాయల విలువైన నోట్లు చట్ట బద్ధంగా చలామణిలో ఉంటాయని స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎలాంటి భయాలు అవసరం లేదని, పుకార్లను నమ్మవద్దని నిర్మలా సీతారామన్ సూచించారు. దేశంలో చలామణిలో ఉన్న పెద్ద నోట్లను కేంద్రం గతంలో రద్దు చేసిన విషయం తెలిసిందే. అదే తరహాలో 2 వేల రూపాయల నోట్లను కూడా ఉపసంహరిస్తారని గత కొద్ది రోజులుగా ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే చాలా బ్యాంకులు ఏటీఎంలలో 2 వేలు రూపాయల నోట్లను తరువాయి 2లో..

## రాజధర్మాన్ని నిర్వర్తించండి

### రాష్ట్రపతిని కలిసిన కాంగ్రెస్ పార్టీ బృందం



న్యూఢిల్లీ: తన విధులను విస్మరించి దేశ రాజధానిలో చెలరేగిన హింసకు కారణమైన కేంద్ర హోం మంత్రి అమిత్ షాను వెంటనే పదవి నుంచి తొలగించాలని కాంగ్రెస్ పార్టీ తాత్కాలిక అధ్యక్షురాలు, యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ డిమాండ్ చేశారు. ఢిల్లీలో 34 మంది ప్రాణాలు కోల్పోతూ ఉంటే కేంద్ర ప్రభుత్వం, అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వం ప్రేక్షకపాత్ర వహించాయని విమర్శించారు. పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) అనుకూల, వ్యతిరేక వర్గాల మధ్య చెలరేగిన ఘర్షణలు తీవ్ర రూపందాల్చిన నేపథ్యంలో.. సోనియా గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ నాయకుల బృందం రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను కలిసి మెమొరాండం సమర్పించారు. రాష్ట్రపతిగా ఉన్న అధికారాలను వినియోగించి రాజ ధర్మాన్ని నిర్వర్తించాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు. పౌరులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను.. ప్రభుత్వం నిర్వర్తించాల్సిన విధులను గుర్తు చేయాల్సిందిగా కోరారు. అదేవిధంగా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన హోం మంత్రిని పదవి నుంచి తొలగించాల్సిందిగా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

ఈ క్రమంలో రాష్ట్రపతిని కలిసిన అనంతరం సోనియా గాంధీ మీడియాతో మాట్లాడుతూ... హోం మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా కొత్తగా ఎన్నికైన ఢిల్లీ ప్రభుత్వం తీరును కూడా ఆమె తప్పుబట్టారు. ఇక మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మాట్లాడుతూ... రాజధర్మాన్ని కాపాడాల్సిందిగా రాష్ట్రపతికి విజ్ఞప్తి చేశామని తెలిపారు. ఢిల్లీలో చెలరేగిన హింసను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు మల్లికార్జున ఖర్గే, గులాం నబీ ఆజాద్, మాజీ ఆర్థిక మంత్రి పి. చిదంబరం, అహ్మద్‌పటేల్, తరువాయి 2లో..

### ఉత్కంఠ పోరులో భారత్‌దే విజయం

ఆఖరివరకూ పోరాడిన కివీస్..

సెమీ ఫైనల్‌కు చేరిన భారత్

వార్త 8వ పేజీలో..






## అధికారం, పబ్లిసిటీకోసం
# ఎంతకైనా దిగజారుతారు

- అభివృద్ధిని ఎందుకు అడ్డుకుంటున్నారు?
- అధికార వికేంద్రీకరణను స్వాగతించాలి
- లేదంటే.. ప్రజలు తిరుగుబాటు చేస్తారు
- ఏపీఐఐసీ చైర్మన్ ఆర్కే రోజా



అమరావతి: పబ్లిసిటీ కోసం టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఎంతకైనా దిగజారతారని నగరి ఎమ్మెల్యే, ఏపీఐఐసీ చైర్మన్ ఆర్కే రోజా అన్నారు. ప్రజలను రెచ్చగొట్టి, రాజకీయ లబ్ది పొంద డానికే ఆయన విశాఖపట్నం వెళ్లారని మండిపడ్డారు. గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైంద న్నారు. అభివృద్ధిని ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రజలు ప్రశ్నిస్తుంటే దిక్కుతోచని చంద్రబాబు విద్వేష రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. గత ఐదేళ్లలో ఉత్తరాంధ్రకు తీరని అన్యాయం చేశారని ఆరోపించారు.

వైజాగ్ వాళ్లు ఎవరూ రాజధాని కోరుకోవడం లేదన్న చంద్రబాబును ఉత్తరాంధ్ర ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి ప్రశ్నిస్తుంటే సమాధానం చెప్పలేని పరిస్థితి తలెత్తింది. భజన చానళ్లలో తను చెప్పిందే ప్రచారం చేసుకుంటూ తను చెప్పిందే వేద మన్నట్టు చెప్పుకుంటూ ఇన్నాళ్లు ముందుకెళ్లారు. కానీ ఈరోజు పరిస్థితులు తారుమారయ్యాయి. ప్రజల ఆకాంక్షల మేరకు ప్రత్యేక హోదా కోసం వైఎస్ జగన్ ఆరోజు విశాఖకు వెళితే టీడీపీ నాయకులు ఇష్టమొచ్చినట్టుగా మాట్లాడారు. ఎవరు అడిగారు ప్రత్యేక హోదా అని హేళన చేశారు. ప్రజలంతా ఆకాంక్షిస్తున్నారన్న విషయాన్ని గుర్తించి తరువాయి 2లో..

# విశ్రాంత ఆచార్యుల ఆత్మీయ సమ్మేళనం

ఏయూ : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో పదవీ విరమణ చేసిన ఆచార్యులకు రివైజ్డ్ పెన్షన్ స్కేల్స్‌ను అమలు చేయడం జరిగింది. దీనిని పురస్కరించుకుని విశ్రాంత ఆచార్యులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఏయూ టిఎల్ఎన్ సభామందిరంలో జరిగిన కార్యక్రమంలో వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి పరిశోధనల్లో సైతం విశ్రాంత ఆచార్యుల సలహాలు, సూచనలు తీసుకుంటూ ముందుకు సాగుతామన్నారు. వీరి మేధస్సును వర్సిటీకి ఉపయుక్తంగా నిలుపుతామన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, పూర్వ ఆచార్యులు, పూర్వ ఉపకులపతులు తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# లేఅవుట్ల పరిశీలన



లేఅవుట్లు పరిశీలిస్తున్న ఎంపీడీవో

నాతవరం : నాతవరం మండలం వి.బి.అగ్రహారం, గాంధీనగరం, చెర్లోపాలెం గ్రామాల్లో గురువారం ఎంపిడిఒ ఎల్.యాదగిరీ శ్వరరావు లేఅవుట్లను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉగాది ఇళ్ల స్థలాలు అందజేయనున్న నేపథ్యంలో స్థలాలు సేకరించి ఉపాధి హామీ పనులతో లే అవుట్లు నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లోవ రాజు, మాజీ సర్పంచ్ మాకిరెడ్డి వెంకటరమణ, విఆర్ఒ రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఆఫ్ లైన్ యాప్ ద్వారా పెన్షన్ల పంపిణీ పై గ్రామ వాలంటీర్లకు శిక్షణనిస్తున్న అధికారులు



అనంతగిరి : మండలకేంద్రంలో ఈరోజు మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి యు.కూర్మారావు, ఆధ్వర్యాన ఆఫ్ లైన్ యాప్ ద్వారా పెన్షన్‌ల పంపిణీ పై గ్రామ వాలంటీర్లకు శిక్షణా కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమంలో టైపిస్ట్ శివ తదితరులు పాల్గొన్నారు.

## 'మహా వైకుంఠ నారాయణ యాగం' నిర్వహణకు శాస్త్రోతంగా పందిరిరాట ఏర్పాటు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్య క్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్య నారాయణ స్వామివారి దేవస్థానంలో శ్రీ స్వామి వారి దేవస్థానం నందు 11.03.2020 నుండి 19.3.2020 వరకు జరగనున్న 'చతుర్వేద హవనసహిత పంచాయతన పూర్వక త్రిపాద్వి భూతి మహావైకుంఠనారాయణ యాగం' నిర్వహించుటకు గాను గురువారం ఉదయం 7.41ని.లకు యాగశాల నిర్మాణం చేయుటకు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.త్రినాధ రావు దంపతుల చేతుల మీదుగా వేద పండితులు, వ్రత పురోహితులు చే శాస్త్రోతంగా పందిరి రాట వేశారు.

ఈ కార్యక్రమంలో దేవ స్థానం అధికారులు, సిబ్బంది, భక్తులు, గ్రామ స్థులు తదితరులు పాల్గొన్నారు.

# గ్లాండ్ ఫార్మా సేవలు అమోఘం

### హెచ్ఎమ్ సురేఖ, తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ హరేష్



పరవాడ : గ్లాండ్ పార్మకంపెనీ సేవలు అమోఘమనీ స్కూల్ హెచ్ ఎమ్ పి.సురేఖ, స్కూల్ తల్లిదండ్రులు కమిటి ఛైర్మన్ పైలహరేష్ అన్నారు. గురువారము మండల కేంద్రమైన పరవాడలో గల జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల (బాలుర)లో అరోవతరగతినుండి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులుకు గ్లాండ్ పార్మ కంపెనీ సియస్ ర్ నిధుల్లో భాగంగా అల్పాహార, భోజన వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాన్ని స్కూల్ హెచ్ఎమ్ పి.సురేఖ మరియు స్కూల్ తల్లి దండ్రులకమిటి ఛైర్మన్ పైల హరేష్ చేతులు మీదుగా ప్రారంభించారు. అనంతరము అతిథులు వ ా ట్ల ా డ ్ ం త ్ ా మండలములో 15 ప్రభుత్వ పాఠశాలలకు అల్పాహార, భోజన వితరణను గ్లాండ్ ఫార్మా కంపెనీ ఏర్పాటు చేసిందని తెలిపారు.

చదువుకున్న విద్యార్థులు పట్ల కంపెనీ చేపడుతున్న సేవలు అమోఘమనీ ఈసందర్భంగా అన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనువాస్ కుమార్, కృష్ణారావు, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## 3వ తేదీన కంటి అంగవైకల్యం ధ్రువీకరణ పత్రాల జారీ

యానాం : స్థానిక యానాం ప్రభుత్వాసుపత్రిలో మార్చి 3వ తేదీన కంటి అంగవైకల్య ధృవీకరణ పత్రాలు జారీ చేయనున్నట్లు ఆసుపత్రి సూపర్డెంట్ కె.సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. వారం రోజులపాటు జరుగు నేత్ర వైద్య శిబిరంలో భాగంగా చివరి రోజు మార్చి మూడో తారీఖున అంగవైకల్య ధ్రువీకరణ పత్రాలు జారీ చేయనున్నారు. వీటి కొరకు ముందు రోజు మార్చి 2వ తేదీన తమ పేర్లను ఉదయం 8 గంటల నుంచి 12 గంటల మధ్య యానం ప్రభుత్వాసుపత్రిలో నమోదు చేసుకోవాలని కోరారు. ధ్రువీకరణ పత్రాల కొరకు తమ వెంట ఆధార్ కార్డు రేషన్ కార్డుల జిరాక్సు లను రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటో లను తీసుకురావాలని తెలిపారు.

## శిక్షణా తరగతులను సందర్శించిన జిల్లా విద్యాశాఖాధికారి

భీమునిపట్నం : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేయబడుతున్న ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం కొరకు వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రవేశపెడుతున్న ఆంగ్ల మాధ్యమం శిక్షణా తరగతులను జిల్లా విద్యాశాఖాధికారి బి లింగేశ్వర రెడ్డి స్థానిక ప్రభుత్వ హైస్కూల్లో ఉపాధ్యాయుల శిక్షణా తరగతులను గురువారం సందర్శించి సూచనలు సలహాలు ఇచ్చారు. ఉపాధ్యాయుల వద్ద నుండి ఫీడ్ బ్యాక్ ఎలా ఉన్నాదో ట్రైనింగ్ ఎలా ఉన్నదో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెచ్ ఎం జి. సూర్యనారాయణ, నాగేశ్వరరావు, డిఆర్పీలు గరికిన. పరదేశి, ఆర్ అప్పారావు, సత్యం, ఎం రమాదేవి, పి సంతోష్ కుమార్ లు పాల్గొన్నారు.



ఉత్తర ఆంధ్ర ద్రోహి చంద్రబాబునాయుడు వైజాగ్ ఎయిర్ పోర్టులో అడుగుపెట్టనివ్వకుండా అడ్డుకోవాటానికి ఎయిర్ పోర్టులో ఉన్న విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు

# బాబుకు విశాఖలో చుక్కెదురు

### వెనక్కి పంపిన వైకాపా శ్రేణులు .. కెకె రాజు అద్వర్యంలో నిరసన



విశాఖ సిటీః విశాఖ పర్యటనకు వచ్చిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు కు విశాఖ విమానాశ్రయం లో చేదు అనుభవం ఎదురైంది. విశాఖను పరిపాలన రాజధానిగా ప్రకటించిన ప్రభుత్వానికి వ్యతిరేకంగా శాసనమండలిలో చంద్రబాబు వ్యబహరించిన తీరు విధానాలకు నిరసనగా గురువారం విశాఖ విచ్చేసిన చంద్రబాబును గో బ్యాక్ అంటూ విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు అద్వర్యంలో భారీగా విచ్చేసిన కార్యకర్తలు చంద్రబాబును అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## నూతన వధూవరులకు సీఎం జగన్ ఆశీర్వాదం



కర్నూలు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి కుమారుడు రామ్మోహన్‌రెడ్డి వివాహ వేడుక రాగ మయూరి రిసార్ట్స్‌లో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు ముఖ్యమంత్రితో పాటు మంత్రులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్, ఎంపీ సంజీవ్ కుమార్, ఎమ్మెల్యేలు ఆర్కే రోజా, సాయిప్రసాద్ రెడ్డి, బాల నాగిరెడ్డి, కాటసాని రామిరెడ్డి, హఫీజ్ ఖాన్, మాజీ ఎంపీ బుట్టా రేణుక, చల్లా రామకృష్ణారెడ్డి, ఎస్వీ మోహన్ రెడ్డి, బీవై రామయ్యతో పాటు పలువురు వైఎస్సార్ సీపీ నేతలు హాజరై నూతన జంటలను ఆశీర్వదించారు.

అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తిరిగి విజయవాడ బయల్దేరారు. కాగా అంతకు ముందు గన్నవరం విమానాశ్రయం నుంచి ఓర్వకల్లు ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నేతలు ఘనంగా స్వాగతం పలికారు.

**మొదటి పేజీ తరువాయి**

### కర్నూలులో హైకోర్టు ఏర్పాటుకు కేంద్ర అనుమతి కోరాం

వధూవరూలను ఆశీర్వదించారు. ఈ వేడుకకు హాజరయ్యేందుకు గురువారం ఉదయం తాడేపల్లి నుంచి గన్నవరం చేరుకుని అక్కడి నుంచి ఓర్వకల్లు విమానశ్రయానికి సీఎం జగన్ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఓర్వకల్లు విమానశ్రయంలో సీఎం జగన్‌కు ఎంపీ టీజీ వెంకటేశ్‌తో పాటు స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, జిల్లా అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం సీఎం జగన్‌తో టీజీ వెంకటేశ్ కాసేపు ముచ్చటించారు.

### పబ్లిసిటీ కోసమే బాబు డ్రామా

దుష్ప్రచారం చేయిస్తున్నారని మండిపడ్డారు. కాగా ప్రజలను రెచ్చగొట్టి బాబు అబ్ది పొందాలని చూస్తున్నారని, ఇప్పటికైన ఆయన తీరు మార్చుకోవాలన్నారు. బాబుకు విశాఖ ప్రజల ఓట్లు కావాలి కానీ.. విశాఖలో ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌కు మాత్రం వ్యతిరేకి అన్నారు. అమరావతితో పాటు రాష్ట్రం బాగుపడాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కోరుకుంటుంటే.. బాబు మాత్రం తాను మాత్రమే బాగుపడాలని కోరుకుంటున్నారన్నారు. అభివృద్ధి అంతా హైదరాబాద్‌లో కేంద్రీకరించడం వల్ల ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి జరగలేదన్నారు. ఇక సీఎం జగన్‌కు మంచిపేరు వస్తుందనే బాబు అభివృద్ధి వికేంద్రీకరణను అడ్డుకుంటున్నారని మంత్రి వ్యాఖ్యానించారు.

### అమరావతి తప్ప రాష్ట్రాభివృద్ధి అక్కరలేదు

విమర్శించారు. అరగంట పాటు విమానాశ్రమంలో ఉండాలని పోలీసులు సూచించినా బాబు పట్టించకోలేదన్నారు. ప్రజలను రెచ్చగొట్టి అబ్ధిపొందేందుకు చంద్రబాబు ప్రణాళికలు చేస్తున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు.

### అధికారం, పబ్లిసిటీకోసం ఎంతకైనా దిగజారుతారు

ప్రత్యేకహోదాపై తర్వాత చంద్రబాబు యూటర్న్ తీసుకున్నారు. మళ్లీ ఇప్పుడు ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలు దెబ్బతీసేవిధంగా చంద్రబాబు వ్యవహరిస్తున్నారు. రాజధాని అవసరం లేదని ఉత్తరాంధ్ర వాసులు అంటున్నారన్న దానికి ఉత్తరాంధ్రలో చంద్రబాబు తిరగలేని పరిస్థితి వచ్చింది. రెచ్చగొట్టే ధోరణిలో వెళ్తుతున్నారు. ప్రాంతాల మధ్య గొడవలు సృష్టించి చిచ్చు పెట్టాలన్న ప్రయత్నం చేస్తున్నట్టు స్పష్టంగా కనబడుతోంది. ఆయన జనచైతన్య యాత్ర చేసుకుంటే ఎవరూ అడ్డుపడరు. కానీ ప్రజలకు సమాధానం చెప్పి వెళ్లాల్సిన పరిస్థితి ఉందని చంద్రబాబు తెలుసుకోవాలి. పబ్లిసిటీ కోసం చంద్రబాబు ఎంతకైనా దిగజారిపోతారనడానికి ఇది నిదర్శనం. అమరావతిలోని 29 గ్రామాల గురించే ఆలోచిస్తున్నారు కానీ, 13 జిల్లాల అభివృద్ధి గురించి ఆయనకు పట్టడం లేదు. సొంత లాభం గురించి ఆలోచిస్తూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నారని ప్రజలు గమనించారు కాబట్టే ఉత్తరాంధ్ర, రాయలసీమలో ప్రజలే స్వచ్ఛందంగా ఆయనను తరిమికొట్టే పరిస్థితి వచ్చింది. చంద్రబాబు ఇప్పటికైనా తెలుసుకుని అధికార వికేంద్రీకరణను స్వాగతించాలి. టీడీపీ బతికి ఉందని చెప్పుకోవడానికే ఇలాంటి అంశాలను తెరపైకి తెస్తున్నారు. గతంలోగా పరిస్థితులు ఇప్పుడు లేవు. ప్రజలు చైతన్యవంతులై చంద్రబాబు డ్రామాలను గమనిస్తున్నారు. కేవలం రెచ్చగొట్టడానికే ఆయన విశాఖకు వచ్చారు తప్పా మరోటి కాదు. ప్రజలకు సమాధానం చెబితేనే ఆయన ముందుకు వెళ్లగలుగుతారని ఎమ్మెల్యే రోజా అన్నారు.

### రూ.2 వేల నోటు చెలామణిలోనే ఉంటుంది

ఉంచకపోవడం కూడా ప్రచారానికి బలం చేకూర్చింది. 2 వేల రూపాయల నోట్లకు బదులు 500 రూపాయల నోట్లనే ఎటీఎంలలో ఉంచుతుండటంతో ఇలాంటి వార్తలకు ప్రాధాన్యత ఏర్పడింది.

### రాజధర్మాన్ని నిర్వర్తించండి

రణ్‌దీప్ సింగ్ సూర్జేవాలా తదితరులు సోనియా గాంధీ, మన్మోహన్ సింగ్‌లతో కలిసి రాష్ట్రపతిని కలిసిన బృందంలో ఉన్నారు.

## మూడు రాజధానులకే మద్దతు : జనసేన ఎమ్మెల్యే రాపాక వర్రప్రసాద్



తిరుమల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన బాగుందని జనసేన ఎమ్మెల్యే రాపాక వర్రప్రసాద్ అన్నారు. గురువారం ఆయన తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ..అభివృద్ధి వికేంద్రీకరణకు మద్దతు తెలుపుతున్నానని పేర్కొన్నారు. విశాఖపట్నం రాజధానిగా ఉంటే గోదావరి ప్రాంతాల్లో వెనుకబడిన ప్రాంతాలన్ని అభివృద్ధి చెందుతాయని తెలిపారు. గోదావరి జిల్లాలు అభివృద్ధి చెందాలంటే మూడు రాజధానులు అవసరమని స్పష్టం చేశారు. పవన్ కల్యాణ్, తాను ఈ మధ్య కాలంలో కలవలేదని.. ఎటువంటి సమాచారం రాలేదని చెప్పారు. తాను జనసేన పార్టీకి దూరంగా లేను..దగ్గరగా లేను.. జనసేన ఎమ్మెల్యేగానే ఉన్నానన్నారు. ప్రభుత్వ విధానాలు నచ్చితే మద్దతు తెలుపుతానని ముందే చెప్పానని ఎమ్మెల్యే రాపాక పేర్కొన్నారు.

**చంద్రబాబు రాక్షస పాలన చేశారు: నారాయణ స్వామి**

సీఎం వైఎస్ జగన్ నవరత్నాలను బైబిల్, ఖురాన్, భగవద్గీతలా ముందుకు తీసుకెళ్తున్నారని డిప్యూటీ సీఎం నారాయణ స్వామి అన్నారు. గురువారం ఆయన తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. దశలవారీగా మద్యపాన నిషేధంతో పాటు విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. 14 సంవత్సరాల చంద్రబాబు పాలనలో రాక్షస పాలన చేశారని విమర్శించారు.

ప్రజలు విసిగి రామరాజ్యం కావాలని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేశారని పేర్కొన్నారు. కూలి చేసే కార్మికులను మద్యానికి బానిసలుగా చేస్తూ తాగుబోతు సంఘానికి అధ్యక్షుడి చంద్రబాబు తయారయ్యారని నారాయణ స్వామి ఎద్దేవా చేశారు.

### పాక్ క్రికెటర్ ఫఖర్ జమాన్ జట్టులో రోహిత్‌శర్మ

కరాచీ: పాక్ క్రికెటర్ ఫఖర్ జమాన్ ప్రకటించిన తన ఆల్‌టైం టీ20 ఎలెవన్ జట్టులో టీమిండియా హిట్‌మ్యాన్ రోహిత్‌శర్మకు స్థానం కల్పించాడు. అదే సమయంలో టీమిండియా రన్ మెషీన్ విరాట్ కోహ్లీ, మాజీ సారథి మహేంద్రసింగ్ ధోనీలకు మాత్రం చోటు దక్కలేదు. అతడి జట్టులో ఎక్కువమంది ఇంగ్లండ్ క్రికెటర్లు ఉండడం గమనార్హం. ఇండియా, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్, పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ నుంచి ఒక్కో ఆటగాడిని ఎంచుకున్నాడు. ఫఖర్ జట్టులో ఆశ్చర్యం కనిపించే ఎన్నో అంశాలు ఉన్నా.. విరాట్ కోహ్లీ, బాబర్ ఆజం, క్రిస్‌గేల్ వంటి ఆటగాళ్లను పక్కన పెట్టడం కంటే మాత్రం కాదు. ఓపెనర్లుగా రోహిత్, దక్షిణాఫ్రికా ఆటగాడు ఏబీ డివిలియర్స్‌ను ఎంచుకున్నాడు. ఏబీని ఎంచుకోవడంలో ఆశ్చర్యం లేకపోయినా, అతడి బ్యాటింగ్ స్థానం మాత్రం అందరినీ విస్తుపోయేలా చేసింది.

# మదర్ చారిటబుల్ ట్రస్ట్‌కు సేవారత్న జాతీయ అవార్డు



సబ్బవరం : మండల కేంద్రంలో ఉన్న స్థానిక మదర్ చారిటబుల్ ట్రస్ట్ గత ఆరు సంవత్సరాల నుంచి చేస్తున్న సేవలను గుర్తించి మరో సేవా రత్న జాతీయ అవార్డు లభించింది. ఈ మేరకు మార్చి 15న తిరుపతిలో జరిగిన అవార్డు ప్రదానోత్సవ సభలో మదర్ చారిటబుల్ ట్రస్ట్ సేవా సంస్థ చైర్మన్ వి. సత్య గంగరాజుకు ఉత్తమ సేవారత్న జాతీయ అవార్డు అందించనున్నట్లు తెలిపారు. బుధవారం హైదరాబాద్ బహుజన సాహిత్య అకాడమీ అధికారులు వి.సత్య గంగరాజుకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా విలేఖర్లకు ఒక ప్రకటనలో గురువారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాదులోని బహుజన సాహిత్య అకాడమీ అధికారులు జాతీయ స్థాయిలో పలు స్వచ్ఛంద సేవా సంస్థలు అందించే ఉత్తమ సేవా రత్న అవార్డులకు సబ్బవరం మదర్ చారిటబుల్ ట్రస్ట్‌ను ఎన్నుకోవడం ఎంతో ఆనందదాయకంగా ఉన్నది అన్నారు. మా ట్రస్ట్ చేస్తున్న సేవలను గుర్తించి జాతీయ స్థాయిలో రెండు అవార్డులు లభించినందుకు తమ ఆనందాన్ని హర్షాన్ని వ్యక్తం చేశారు. హైదరాబాదు బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రకటించిన జాతీయ అవార్డు మార్చి 15న తిరుపతిలో జరగనున్న జాతీయ అవార్డులు ప్రదానోత్సవ సభలో అందజేయడం జరుగుతుందని బి ఎస్ ఏ దక్షిణ ఇండియా ప్రధాన కార్యదర్శి జి విష్ణువర్ధన్ ఉత్తర్వులలో పేర్కొన్నారు.

# ఏపీ కస్టమ్స్ మరియు కేంద్రపన్నుల ముఖ్య కమిషనర్‌గా నరేష్ పెనుమాక



విశాఖ సిటీః నరేష్ పెనుమాక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతా పరిధిగా గల కస్టమ్స్ మరియు కేంద్రపన్నుల శాఖ ముఖ్య కమిషనర్ గా గురువారం పూర్తి స్థాయి బాధ్యతలు స్వీకరించారు. భువనేశ్వర్ జోన్ ముఖ్య కమిషనర్ గా ఉంటూ ఇప్పటివరకు విశాఖపట్నం జోన్ అదనపు బాధ్యతలు నిర్వహించేవారు. ప్రస్తుతం బదిలీపై విశాఖ జోన్ పూర్తిస్థాయి బాధ్యతలను స్వీకరించారు.

1987 బ్యాచ్ ఐ.ఆర్.ఎస్.(కస్టమ్స్ జి.ఎస్.టి) అధికారి అయిన నరేష్ పెనుమాక, ఎం.కామ్., ఎల్.ఎల్.బి.లతో పాటు, ఇంగ్లిష్ లాలో లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్ పొలిటికల్ సైన్స్, యు.కె. నుండి సర్టిఫికేట్ కోర్స్ చేసారు. కస్టమ్స్, సెంట్రల్ ఎక్సైజ్, సర్వీస్ టాక్స్, ఎంటి-స్మగ్లింగ్ మరియు జి.ఎస్.టి. శాఖలలో వివిధ స్థాయిలలో ముంబయి, హైద్రాబాద్, ఔరంగాబాద్, కొచ్చిన్, చండీగఢ్ మరియు భువనేశ్వర్ లలో పనిచేసారు. 2007-09 సం. మధ్య ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రిత్వశాఖ అదనపు కార్యదర్శిగాను, 2015-16 సం. మధ్య చేనేత, జౌళి మరియు చక్కెర శాఖల కార్యదర్శిగాను బాధ్యతలు నిర్వహించారు. తన పదవీ కాలంలో దాదాపు రూ. 429 కోట్ల మేర పన్ను ఎగవేతలను వెలికి తీసారు. సుమారు రూ.5,21,269/- కోట్ల అదనపు పరోక్ష పన్నుల సమీకరణ మార్గాలను సూచిస్తూ చేసిన పరిశోధన పత్రాన్ని 14 వ ఆర్థిక సంఘానికి 2014లో సమర్పించారు.

ఫ్యూచర్ వరల్డ్ పేరుతో వివిధ దేశాల రాజకీయ, ఆర్థిక, శాస్త్ర సాంకేతిక రంగాలపై పుస్తకాన్ని రాసారు. హాంగ్ కాంగ్, పారిస్, అట్లాంటా నగరాలలో జౌళి పరిశ్రమ సంబంధిత సమావేశాలకు, ప్రదర్శనలకు ఆయన హాజరయ్యారు. 2014లో టోక్యోలో జరిగిన జపాన్-ఐ.ఎం.ఎఫ్. మాక్రో ఎకనమిక్స్ సెమినార్ లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించారు. జి.ఎస్.టి.పై నవంబర్ 2019లో జరిగిన ముఖ్య డైరెక్టర్ జనరల్/ముఖ్యకమిషనర్ ల మొట్టమొదటి సమావేశానికి ఆయన భువనేశ్వర్ లో ఆతిధ్యం అందించారు.

# పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య



నర్సీపట్నంః నర్సీపట్నం బలిఘట్టం ఫైర్‌స్టేషన్ వద్ద నర్సీపట్నం ఆలేటిజమ్మయ్యవీధికి చెందిన కాళ్ల బాలకృష్ణ(28) పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. మంగళవారం మధ్యాహ్నం నుండి బాలకృష్ణ పడలేదు. అయితే ఉత్తరవాహిని వెళ్లేదారిలో పురుగుల మందు సేవించి మృతి చెంది ఉండటాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి విచారణ చేపడుతున్నారు. ఆత్మహత్యకు సంబంధించిన కారణాలు తెలియరాలేదు.

# నేడు ఆర్టీసి కార్మికుల సమస్యలపై రిలే నిరసన

నర్సీపట్నంః ఆర్టీసి కార్మికుల సమస్యల పరిష్కారానికి శుక్రవారం విశాఖలో నిర్వహించే రిలే నిరాహారదీక్షలను విజయవంతం చేయాలని నర్సీపట్నం ఆర్టీసి డిపో ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి వై.రామం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు విశాఖపట్నంలోని జివిఎంసి కార్యాలయం ఎదుట గల గాంధీ విగ్రహం వద్ద ఈ ఆందోళన చేపడుతున్నామన్నారు.

# యువత స్వయం ఉపాధికి కెవిఐసి చేయూత

## గీతం లో కెవిఐసి ప్రాంతీయ అధికారి ఆర్‌కె.చౌదరి



సాగర్‌నగర్ః యువత పారిశ్రామిక వేత్తలుగా ఎదగడానికి అవసరమైన స్వయం ఉపాది మార్గాలకు కేంద్ర ప్రభుత్వ ఖాదీ మరియు విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ (కెవిఐసి) చేయూతను అందిస్తోందని కెవిఐసి ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ కార్యాలయం డిప్యూటి చీఫ్ ఎగ్సిక్యూటివ్ ఆఫీసర్ ఆర్‌కె.చౌదరి తెలిపారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో కెవిఐసి జాతీయ అవగాహన కార్యక్రమం-2020లో ఆయన గురువారం పాల్గొని ప్రసంగించారు. కెవిఐసి మరియు ఆంధ్రప్రదేశ్ ఖాదీ గ్రామీణ పరిశ్రమల మండలి ద్వారా పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో 25 లక్షల రూపాయల వరకు పెట్టుబడితో నడిచే సూక్ష్మ పరిశ్రమలకు సహాయం అందిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటి వరకు రూ. 60 కోట్ల విలువైన 35 పరిశ్రమల ఏర్పాటుకు కెవిఐసి సహకారం అందించిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు కోసం ఎదురు చూడకుండా నేటి యువతరం పది మందికి ఉపాది కల్పించే విధంగా లఘు పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ మాట్లాడుతూ స్టార్టప్ కంపెనీలకు, చిన్న మద్యతరహ పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వాలు అందిస్తున్న ప్రోత్సాహకాలను యువత ఉపయోగించుకోవాలన్నారు. కెవిఐసి సహయి డైరక్టర్ ఆర్.శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ పర్యావరణానికి హని కలగిని విధంగా గ్రామీణ ప్రాంతాలలో సూక్ష్మ, లఘు, మద్యమ పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం సబ్సిడీలను అందిస్తోందన్నారు.గ్రామీణ చేతి వృత్తి పనివారు, నిరుద్యోగ యవతీయువకులు, మహిళా సంఘాలు గ్రామీణ పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు రావాలని కోరారు. గీతం విద్యార్థి వ్యవహారాల డైరక్టర్ ప్రొఫెసర్ కె.వీరభద్రం మాట్లాడుతూ గీతం నుంచి పలువురు విద్యార్థులు విశాఖ పరిసరాలలో వివిధ సంస్థలను ఏర్పాటు చేసి విజయ వంతంగా నడుపుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సి.ధర్మరాజు, కెవిఐసి అధికారులు పాల్గొన్నారు.

# ఏయూలో ఆర్ట్స్ విద్యార్థులకు ఆటల పోటీలు

## హెూరా హెూరీగా తలపడిన క్రీడాకారులు

## 12 విభాగాలకు చెందిన విద్యార్థులకు 9 అంశాల్లో క్రీడా పోటీలు



ఆంధ్రాయూనివర్సిటీ: ఆంధ్రాయూనివర్సిటీకి చెందిన పలు క్రీడా మైదానాల్లో 12 విభాగాలకు చెందిన ఆర్ట్స్ విద్యార్థులకు గురువారం నుంచి క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. ఇటీవలే సైన్స్ విభాగానికి చెందిన విద్యార్థుల ఆటల పోటీలు ముగియగా ప్రస్తుతం ఆర్ట్స్ విభాగం విద్యార్థుల ఆటల పోటీలు మార్చి 3 వరకు నిర్వహించనున్నారు. వందలాది మంది విద్యార్థులు ఖోఖో , కబాడి, వాలీబాల్, త్రోబాల్, టెన్నీకాయిట్, షటిల్, చెస్, రింగ్ టెన్నీస్, క్రికెట్ అంశాల్లో ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం ఏయూ బాస్కెట్ బాల్ మైధానంలో ఖోఖో పోటీలను జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు.విద్యతో పాటు క్రీడలపైన కూడా దృష్టి సారించడం వల్ల మానసిక ప్రశాంతతో పాటు శరీర దేహదారుడ్యం మెరుగుపడుతుందన్నారు. తదుపరి పొలిటకల్ సైన్స్, ఎంకామ్, జర్నలిజం తదితర విభాగాల విద్యార్థుల మధ్య పలు ఆటల పోటీలు హెూరాహెూరీగా కొనసాగాయి. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధ్యాపకులు, పిఇటిలు, ఎంపిడిఇలు పాల్గొన్నారు. ఫిజికల్ విభాగం అధ్యాపకులు చుక్కల సత్యనారాయణ పోటీలను నిర్వహించారు.

# నేడు వైజ్ఞానిక ప్రదర్శన

కోటవురట్లః స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సైన్స్ ఫేర్ నిర్వహిస్తున్నట్లు హెచ్‌ఎం వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. అంతర్జాతీయ సైన్సు దినోత్సవాన్ని పురస్కరించుకొని సైన్సు ఎగ్జిబిషన్ నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందుతుందన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు హాజరు కావాలని కోరారు.

# చెరకు కటింగ్ ఆర్డర్లు ఇవ్వాలి

గొలుగొండః మండలం కొత్తమల్లంపేట చెరకు సేకరణ కేంద్రంలో రైతులకు అవసరమైన కటింగ్ ఆర్డర్ ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. ఇందుకు తగ్గట్టు లారీలు నడపాలని కోరుతున్నారు. ఈ ఏడాది ఏటికొప్పాక చక్కెర కర్మాగారం పరిధిలో క్రషింగ్ ప్రారంభంలో తీవ్ర ఆలస్యం జరిగింది. ఈ వ్యవధి పూర్తి చేయడంలో భాగంగా రైతులు పండించిన చెరకు సేకరణకు సంబంధిత కర్మాగార యాజమాన్యం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# ఒత్తిడికి గురికాకుండా ప్రణాళికబద్ధంగా పరీక్షలు రాస్తే విజయం తథ్యం

## -ప్రముఖ సైకాలజిస్ట్ రామకృష్ణ



సిందియా/ములగాడ : ఒత్తిడి కి గురికాకుండా ప్రణాళిక బద్ధంగా పరీక్షలు రాస్తే విజయం తథ్యంమనిప్రముఖ సైకాలజిస్ట్ రామక ృష్ణ విద్యార్థులకు చూచించారు. శ్రీహరిపురం నగరపాలకసంస్థ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు కొరమండల్ ఫెర్టిలైజర్ సంస్థ సౌజన్యంతో ప్రముఖ సైకాలజిస్ట్ శ్రీ రామక ృష్ణ గారిచే "హ్యాపి ఎగ్జామ్" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పరీక్షలకు ఏ విధంగా సిద్ధం అవ్వాలో తెలియజేశారు. పరీక్షల ఒత్తిడి నుంచి ఎలా బయటపడవచ్చొ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆర్‌వివి యస్ నాగభూషణం సైకాలజిస్ట్ శ్రీ రామక ృష్ణ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ అధికారుల దాడులు

భీమునిపట్నం : ప్రొహిబిషన్ & ఎక్సైజ్ శాఖ అధికారుల ఆదేశాల మేరకు భీమిలి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ వి. రవికుమార్ చెప్పారు. ఆనందపురం మండలం గిడిజాల గ్రామంలో బుద్ధ సుబ్రహ్మణ్యం 7మద్యం సీసాలతో,భీమిలి మండలం, తాటితూరు గ్రామంలో వేముల రాజమ్మ 7 మద్యం సీసాలతో, అదేవిధంగా చిల్లపేట గ్రామంలో రెడ్డి వెంకటరమణ 22మద్యం సీసాలతో పట్టబడినట్లు ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ వి.రవికుమార్ చెప్పారు. ఈ దాడులలో సబ్ ఇన్ స్పెక్టర్ జి.వి రమణ,హెడ్ కానిస్టేబుల్స్ కె.త్రినాథరావు, మురళి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మరిడిమాంబ ఉత్సవంలో ఇద్దరు మృతి



అనకాపల్లి : గ్రామమంతా పండగ వాతావరణంలో సందడిగా ఉంది. చుట్టాలు, బంధువులతో ప్రతీ ఇల్లు కలకలలాడుతుంది. ఇంతలోనే పిడుగులాంటి వార్త దావనంలా వ్యాపించింది. అమ్మవారి పండుగకు విచ్చేస్తున్న వారికి స్వాగతం బేనర్స్ కడుతూ మృతి చెందారని తెలియడంతో విషాద చాయలు అలుము కున్నాయి. వివరాలలోకి వెళ్తి పట్టణ సమీపంలో ఉన్న, విజయరామరాజుపేట లో గురువారం మరిడిమాంబ ఉత్సవం జరుగుతుంది. అదే ప్రాంతానికి చెందిన ఏడిద జగదీష్, ముప్పిడి శ్రీను శ్రీరామ్‌నగర్‌లో ఫ్లెక్సీలు కడుతున్నారు. దురదృష్టవశాత్తు కరెంట్ వైర్లకు బోర్డు తగిలి షాక్‌కు ఇద్దరు గురయ్యారు. వెంటనే స్థానికులు కరెంట్ సరఫరా నిలిపివేసి వారిని నెహ్రూచౌక్‌లో ఉన్న ఉషాప్రైమ్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఏడిద జగదీష్ మృతి చెందారు. చికిత్స పొందుతూ ముప్పిడి శ్రీను కూడా చనిపోయారు. దీంతో కుటుంబ సభ్యుల రోధనలు మిన్ను మిట్టాయి. విజయరామరాజుపేట గ్రామ స్తులలో విషాదం చోటుచేసుకుంది. ఉత్సవ కమిటీ నిర్వా హకులు గ్రామపెద్దలు హుటా హుటీన ఆసుపత్రికి తరలివెళ్లారు. సంఘటన స్థలాన్ని పలువురు సందర్శించి ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. వీరి మృతిపట్ల యువకులు సంతాపం వ్యక్తం చేసారు. మృతదేహాలను పంచ నామ నిమిత్తం వంద పడకల ఆసుపత్రికి తరలించారు. పట్టణ ఎస్ఐ చక్రధర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఖేలో ఇండియాలో గీతం టెన్నిస్ జట్టు ప్రతిభ




సాగర్‌నగర్ః స్పోర్ట్స్ అథారిటి ఆఫ్ ఇండియా (ఎస్ఎఐ) ఆధ్వర్యంలో మొదటి సారిగా భువనేశ్వర్‌లో నిర్వహిస్తున్న ఖేలో ఇండియా జాతీయ స్థాయి విశ్వ విద్యాలయాల క్రీడా పోటీలో గీతం మహిళా టెన్నిస్ జట్టు అత్యుత్తమ ప్రతిభను కనబరిచింది. గీతం టెన్నిస్ జట్టు వరసగా జాదావ్ పూర్ విశ్వవిద్యాలయం మరియు బీర్‌నర్మద్ గుజరాత్ విశ్వ విద్యాలయం జట్లు పై 3-0,3-0 స్కోర్‌తో గెలుపొందిందని గీతం స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డాక్టర్ కె.రామకృష్ణారావు తెలిపారు. గీతం జట్టు క్రీడాకారిణులు ఎమ్.అలేఖ్య, ఆర్.భవ్య, ఎ.శ్రేయ ప్రతిభను చాటారని ఆయన అభినందించారు.ఈ నెల 22 నుంచి 29వ తేదీ వరకు కొనసాగుతాయన్నారు.

# ఆశాజనకంగా రబీ వరి



నాతవరంః రబీ వరి సాగు ఆశాజనకంగా ఉంది. గతంలో పోల్చుకుంటే ఈ ఏడాది వరి నాట్లు అధిక విస్తీర్ణంలో వేశారు. ఖరీఫ్ ఆశించిన స్థాయిలో ధాన్యం దిగుబడి రావడంతో అదే ఉత్సాహంతో సాగు చేపట్టారు. మండలంలో రబీ సాగు విస్తీర్ణం 1742 హెక్టార్లు కాగా, 1702 హెక్టార్లలో నాట్లు వేశారు. వాతావర్ణాణం అను కూలంగా ఉండటంతో పైరు ఎదుగుదల బాగుందని రైతులు తెలిపారు. నిమ్మకట్టు ఆనకట్ల, సరుగుడు పంచాయతీ పరిధిలో అధికంగా రైతులు వరినాట్లు వేశారు. చమ్మచింత, గుమ్ముడు గొండ, వల్సంపేట, గునుపూడి ప్రాంతాల్లో వ్యవసాయ బోర్ల సాయంతో అరకొరగా వరి వేశారు. మార్కెటింగ్ సమస్య లేకుండా ఉండేందుకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంతో రైతుల్లో ఉత్సాహం నెలకొంది. అందుకు తగ్గట్టుగానే రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తున్నామని ఏఒ శైలజ తెలిపారు.

# చంద్రబాబు... గోబ్యాక్



అనకాపల్లి : ఉత్తరాంధ్ర అభివృద్ధిని అడ్డుకుంటున్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు విశాఖపట్నంలో అడుగుపెట్టె హక్కులేదని వైసీపీ పట్టణ అద్యక్షులు మందపాటి జానకిరామరాజు (జాని) అన్నారు. ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాధ్ ఆదేశాల మేరకు ఉత్తరాంధ్ర పర్యటనకు విశాఖ ఏయిర్‌పోర్టుకు వస్తున్న మాజీ సిఎం చంద్రబాబు పర్యటనను వైసీపీ నాయకులు ఏయిర్‌పోర్టులో ఉత్తరాంధ్ర ద్రోహి ప్లాకార్డులు పట్టుకుని అడ్డుకున్నారు. ఈసందర్భంగా జాని మాట్లాడుతూ విశాఖను కార్యనిర్వాహణ రాజధానిగా ఏర్పాటు చేసి అభివృద్ధి చేద్దామని సిఎం జగన్మోహన్‌రెడ్డి సంకల్పిస్తే మాజీ సిఎం చంద్రబాబునాయుడు ఉత్తరాంధ్ర అభివృద్ధిని అడ్డుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గొర్లి సూరిబాబు, కొణతాల మురళీ, ఆళ్ల నాగేశ్వరరావు, భీశెట్టి జగన్, ఆడారి సూరిఅప్పారావు, జాజుల రమేష్, వేగి త్రినాథ్, పిడి గాంధి, కొణతాల సంతోషి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## హింసా విధ్వంసాలతో ఆందోళన

ఏదైనా వివాదాంశంపై భిన్నాభిప్రాయాలు ఉండటం సాధారణం. నిరసన ప్రదర్శనలు కూడా సాగుతుంటాయి. పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం గల రాజకీయ పక్షాలు ముందుకువచ్చి, భయాందోళనలతో ఉన్న వర్గాలకు భరోసా ఇవ్వాలి. పార్లమెంటరీ పద్ధతిలో పరిష్కారం లభిస్తుందనే నమ్మకం కలిగించాలి. ఆందోళనకారుల తరపున బాధ్యత తీసుకొని చర్చలు సాగించాలి. కానీ జాతీయపక్షమైన కాంగ్రెస్, స్థానికంగా బలంగా ఉన్న ఆప్ వ్యవహరించిన తీరు సంతృప్తికరంగా లేదు. రాజధాని ఢిల్లీలోని ఈశాన్య ప్రాంతంలో మూడురోజుల పాటు పెచ్చరిల్లిన హింసావిధ్వంసాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ విద్వేషదాడుల్లో ఇరువై మందికి పైగా మరణించగా, దాదాపు మూడు వందల మంది గాయపడ్డారు. గూఢచార విభాగం యువ అధికారి ఒకరు కూడా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. సాధారణంగా ఘర్షణలు లేదా దాడులు సాగినప్పుడు చేతికందిన కర్రలు, కత్తులు వినియోగిస్తారు. కానీ ఈ దాడుల్లో అనేకమందికి బుల్లెట్ గాయాలు కావడం దిగ్భ్రాంతికరం. మరణించిన వారిలో దాదాపు పది మందికి బుల్లెట్ గాయాలున్నాయి. దీనిని బట్టి మారణాయుధాలు సంఘ విద్రోహశక్తుల దగ్గర ఏమేర చేరాయో అర్థం చేసుకోవచ్చు. కొంతమందిపై యాసిడ్ దాడులు జరిగాయి. దుండగులు పోలీసులపైనే పెట్రోలు బాంబులు విసిరారు. ఇనుప చువ్వలు, కర్రలు చేతబూని, హెల్మెట్లు పెట్టుకొని, గుంపులుగా వచ్చి సాగించిన దాడులను గమనిస్తే, ఇవి అనుకోకుండా పెల్లుబికినవి కావని, పథకం ప్రకారం సాగిన దాడులని అర్థమవుతున్నది. పారా మిలిటరీ, రాపిడ్ యాక్షన్ ఫోర్స్, సీఆర్‌పీఎఫ్ దళాలను రంగంలోకి దింపి, కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులు జారీ చేస్తే కానీ పరిస్థితి అదుపులోకి రాలేదు. రాజధాని ఢిల్లీలోనే, అధికారపీఠాలకు సమీపంలో ఇంత హింస, విధ్వంసం చెలరేగడాన్ని తీవ్రంగా పరిగణించాలి. నిప్పు రాజేసింది ఎవరైనా కావచ్చు. అవకాశం దొరికితే హత్యలు, విధ్వంసాలు సాగించడానికి సంఘ విద్రోహశక్తులు కాచుకొని ఉంటాయి. అందుకే పరిస్థితి అదుపు తప్పకుండా శాంతి భద్రతలను, సామరస్య జీవనాన్ని కాపాడటం తమ బాధ్యతగా అన్నివర్గాలూ గుర్తించాలి. దేశంలో పాదుకొని ఉన్న ప్రజాస్వామిక, రాజ్యాంగవ్యవస్థలకు ఇటువంటి ఘటనలు పరీక్ష వంటివి. శాసనసభ్యులు, పరిపాలన యం త్రాం గం, న్యాయస్థానం, రాజకీయపక్షాలు మొదలైన వ్యవస్థలన్నీ చట్టబద్ధపాలనను, ప్రజల హక్కుల ను, సామరస్య జీవనాన్ని పరిరక్షించడంలో క్రియాశీలంగా వ్యవహరించాలి. ఒక వ్యవస్థ విఫలమైనా ఇతర వ్యవస్థలు అప్రమత్తం కావా లి. ఢిల్లీలో హింసాకాండ సందర్భంగా హైకోర్టు వ్యవహరించిన తీరు ప్రశంసనీయమైనది. ఈ అల్లర్ల సమయంలో పోలీసులు వ్యవహరించిన తీరుపై తీవ్ర విమర్శలు వచ్చిన నేపథ్యంలో, న్యాయస్థానం తీవ్రంగా స్పందించి ప్రజలను రెచ్చగొట్టిన నాయకులపై చర్య తీసుకోవాలని ఆదేశాలు జారీచేసింది. పౌరసత్వ సవరణ చట్టం పై వ్యతిరేక ప్రదర్శనలకు ఢిల్లీ కేంద్ర బిందువైం ది. ఢిల్లీ శాసనసభ ఎన్నికల సందర్భంగా రాజకీ య నాయకులు ఈ వివాదాన్ని ఉపయోగించుకోవడానికి యత్నించారు. దానికి కొనసాగింపు గానే తాజా విద్వేషదాడులు, విధ్వంసాలు చోటు చేసుకున్నాయనే అభిప్రాయం కూడా ఉన్నది. అందువల్లే ఈ మొత్తం ఉదంతంలో రెచ్చగొట్టేవి ధంగా వ్యవహరించిన నలుగురు బీజేపీ నాయకులపై చర్యలు తీసుకోవాలని న్యాయస్థానం ఢిల్లీ పోలీసులను ఆదేశించింది. కపిల్‌మిశ్రాతో పాటు అనురాగ్ ఠాకూర్, పర్వేశ్ వర్మ, అభయ్ వర్మపైనా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హైకోర్టు సూచించింది. విధ్వంసాలకు పాల్పడినవారందరిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించింది. వీరు విద్వేష ప్రసంగాలు చేసిన దృశ్యాలు టీవీ చానెల్స్‌లో ప్రసారమయ్యాయి. కపిల్ మిశ్రా ముందుండి విద్వేషదాడులు సాగిస్తుంటే, పోలీసులు చూసీచూడనట్టు వ్యవహరించారనే ఆరోపణ ఉన్నది. అభయ్ వర్మ గోలీ మారో... అంటూ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారనే ఆరోపణ ఉన్నది. ఢిల్లీ అల్లర్ల తీరును పరిశీలిస్తే రాజకీయవ్యవస్థ బాధ్యతారాహిత్యం స్పష్టంగా కనబడుతున్నది. ఢిల్లీ హైకోర్టు చర్యలకు ఆదేశించిన నలుగురు నాయకులు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి చెందినవారు. కపిల్ మిశ్రా గతంలో బీజేపీ ఎమ్మెల్యే, ఇప్పటికీ ఢిల్లీలో ప్రముఖ నాయకుడు. పర్వేశ్ వర్మ లోక్‌సభసభ్యుడు. అభయ్ వర్మ పార్టీ తరపున శాసనసభ్యుడి గా ఎన్నికయ్యారు. ఇక అనురాగ్‌ఠాకూర్ కేంద్ర మంత్రి. హిమాచల్‌ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ప్రేమ్‌కుమార్ ధుమాల్ కుమారుడు. రాజకీయ కుటుంబం నుంచి ఎదిగివచ్చారు. ఎన్నికల ప్రచార సభల్లో, పార్లమెంటులో వాజపేయి ప్రసంగాలు విన్నవారికి వీరి ప్రవర్తన ఆశ్చర్యం కలిగిస్తుంది.

# మార్చి 3న శ్రీశ్రీశ్రీ పరదేశి అమ్మవారి మహోత్సవములు

- ప్రముఖ సంఘ సేవకుడు బోకం శ్రీనివాస్ స్వీయ నిధులతో జాతర మహోత్సవం
- క్రీడాకారులను ప్రోత్సహించేందుకు వివిధ ఆటల పోటీలు
- షటిల్ ఆడి యువతను ప్రోత్సహించిన బోకం శ్రీనివాస్ (నెం.9 శ్రీనివాస్ )



సబ్బవరం : విశాఖ రూరల్ సబ్బవరం మండలం తవ్వవానిపాలెం గ్రామ దేవత అయిన శ్రీశ్రీశ్రీ పరదేశి అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా మార్చి 3వ తేదీన అంగరంగ వైభవంగా నిర్వహించుటకు ప్రముఖ సంఘ సేవకుడు, వ్యాపారవేత్త, ఆధ్యాత్మికవేత్త బోకం శ్రీనివాస్ (నెం.9 శ్రీనివాస్) తన స్వీయ నిధులతో జరిపించేందుకు బోకం శ్రీనివాస్ యూత్ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

ఇందులో భాగంగా క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా పలు క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారు. గురువారం సాయంత్రం జిల్లా స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హాజరైన సబ్బవరపు నారాయణ మూర్తి క్రీడాకారులను పరిచయం చేసుకుని ఈ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బోకం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బోకం అప్పలనాయుడు, బోకం కాసుబాబు, బోకం బాలు, షటిల్ అఫీషియల్స్ నాయుడు, శివ మరియు యూత్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్యఅతిథి అయిన ఆర్ఇసిఎస్ మాజీ డైరెక్టర్ సబ్బవరపు నారాయణ మూర్తి, బోకం శ్రీనివాస్ కాసింతసేపు షటిల్ ఆడి క్రీడాకారులను ఉత్తేజపరిచారు.



## ఉమెన్ అండ్ సైన్స్ అనే అంశంపై వ్యాసరచన డిబేట్ పోటీలు

భీమునిపట్నం : స్థానిక మున్సిపల్ హైస్కూల్లో గురువారం ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో ఉమెన్ అండ్ సైన్స్ అనే అంశంపై సైన్స్ డే పురస్కరించుకుని స్కూల్ హెచ్ఎం చెట్టు సహచర ఆధ్వర్యంలో వ్యాసరచన డిబేట్ పోటీలు స్కూల్ విద్యార్థులకు నిర్వహించారు ఇందులో విజేతలకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఎ రామకృష్ణ, గుర్రాల పండరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## భీమిలి జోనల్ పరిధిలో బోర్‌వెల్స్‌లు వేయడానికి అనుమతులు పొందాలి

భీమునిపట్నం: జీవీఎంసీ భీమిలి జోన్ పరిధిలో ఉన్న ప్రజలు ఎండాకాలం ప్రారంభం అవుతున్నందున గత సంవత్సరం ఎండాకాలంలో నీటి ఎద్దడి తీవ్రత ను దృష్టిలో ఉంచుకొని భీమిలి జోనల్ పరిధిలో బోర్ వెల్స్ గాని ఆర్ఓ ప్లాంట్ లు గాని వేయుటకు అనుమతులు మంజూరు చేయడం లేదని భీమిలి జోనల్ కమిషనర్ సి హెచ్ గోవిందరావు తెలియజేశారు. ఎవరైనా వేయాలంటే జోనల్ కార్యాలయం లో ముందస్తు అనుమతులు పొందాలని తెలిపారు. అలాగే జన వాసాల మధ్య బోర్లు మరియు ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు చేసినట్టు గుర్తించి నట్లు అయితే వెంటనే వాటిని తొలగించ బడునని హెచ్చరించారు.

## వసంత బాలా విద్యాహార్‌లో అవగాహన సదస్సు

భీమునిపట్నం : ప్రత్యేక అవసరాల పిల్లల సహిత విద్యపై జిల్లాలోని ఎం ఈ వో లకు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులకు ఐఆర్ ఈటి లకు విశాఖపట్నం వసంత బాలా విద్యాహార్ లో రెండు రోజులపాటు అవగాహన సదస్సు జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లాలోని భవిత సెంటర్ లలో విద్య నేర్చుకుంటున్నా ఉత్తమ సి డబ్ల్యూ ఎస్ ల పిల్లలను సత్కరించారు. ఇందులో భీమిలి భవిత సెంటర్ కు చెందిన కే అక్షయ కు రాష్ట్ర పర్యవేక్షులు శ్రీనివాస రావు మెమొంటో, ప్రశంసా పత్రం అందజేశారు. అక్షయ ని భీమిలి ఎం ఈ ఓ కె. ఎ. బాలమణి, ఐ ఆర్ ఈ టి లు కుమారి, కేజియా కుమారి లు అభినందించారు.

## తొలి రాష్ట్రపతి బాబూ రాజేంద్ర ప్రసాద్ వర్ధంతి. (ఫిబ్రవరి 28)

బీహార్ రాష్ట్రంలోని ఓ మారుమూల గ్రామంలో పుట్టి స్వతంత్ర భారతావని కే రాష్ట్రపతి గా ఏకగ్రీవంగా ఎన్నికై రెండుసార్లు తన అమూల్య సేవలతో భారతీయుల హృదయాలను చూరగొన్న మహోన్నత వ్యక్తి బాబూ రాజేంద్ర ప్రసాద్ 1963 ఫిబ్రవరి 28 న మరణించారు. 1906 కలకత్తా లో జరిగిన స్వాతంత్రోద్యమ సభలో ప్రధాన వక్తలు తిలక్, బిపిన్ చంద్రపాల్, లాలా లజపతిరాయ్, మాలవ్య, జిన్నా మొదలగు వారి ప్రసంగాలు ఆ సభలో వలంటీరుగా పాల్గొన్న బాబూ విని, గోపాల కృష్ణ గోఖలే ను కలుసుకుని, ఆయన స్థాపించిన సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ లో చేరారు. ఓ సారి నీలిమందు తోటల యజమానులకు రైతులకు మధ్య తలెత్తిన ఘర్షణలో గాంధీజీ తో పరిచయం కలిగింది. అప్పట్నుంచి గాంధీజీ సన్నిహితుడిగా మారారు. 1929 లో బీహార్ మహాసభలో సంపూర్ణ స్వాంత్ర్యంత్రాన్ని కోరుతూ తీర్మానం చేశారు. బీహార్ కు నాయకత్వం వహించారు. దాంతో ఆయన్ని ప్రభుత్వం నిర్బంధించి. ఆరు నెలల జైలు శిక్ష విధించింది. 1934 లో భారత కాంగ్రెస్ అధ్యక్షులైనారు. 1942 లో ‘ఇండియా డివైడెట్’ పుస్తకాన్ని రాశారు. 1950 లో నూతన రాజ్యాంగం అమల్లోకి వచ్చాక, దేశానికి 1952 లో తొలి రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. మళ్లీ 1957 లో రెండవసారి కూడా ఎన్నికైనారు. 1962 లో పదవీవిరమణ చేసిన బాబూ రాజేంద్ర ప్రసాద్ దేశానికి ఎంతో సేవ చేశారు. వీరు డిసెంబర్ 3, 1884 న బీహార్ రాష్ట్రంలోని జీరాదేయి గ్రామంలో జన్మించారు. 1893 వరకు పారశీక గురువు వద్ద ప్రాథమిక విద్యా, అనంతరం కాలేజీ చదువుల్లో సర్.జగదీష్ చంద్ర బోస్, సి.పి.రే వంటి ప్రముఖుల వద్ద విద్య అభ్యసించారు. మాస్టర్ ఆఫ్ లాస్ డిగ్రీ పూర్తిచేసి కలకత్తా హై కోర్టు లోనూ, పాట్నా హై కోర్టులో నూ లాయర్ గా ప్రాక్టీసు చేశారు. న్యాయశాస్త్రంలో డాక్టరేట్ డిగ్రీ పొందారు. పాట్నా పురపాలక సంఘానికి అధ్యక్షులుగా పనిచేశారు. 1905 లో విదేశీ వస్త్ర, వస్తు బహిష్కరణ ఉద్యమంతో రాజకీయాలలో చురుగ్గా ప్రవేశించారు. బిపిన్ చంద్రపాల్, అరవింద ఘోష్ లాంటి మహా వ్యక్తుల వ్యాసాలతో మరింత ప్రభావితమయ్యారు.

1946 సెప్టెంబర్ లో నెహ్రూ నాయకత్వంలో ఏర్పాటైన తాత్కాలిక ప్రభుత్వంలో వ్యవసాయ శాఖా మంత్రిగా నియమితులై నారు. రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షులైనారు. భారత ప్రభుత్వం వీరికి 1962 లో భారత రత్న అవార్డును అందచేసింది. వీరి జయంతి డిసెంబర్ 3 న న్యాయవాదుల దినోత్సవం గా నిర్వహిస్తారు. ఈయన తన ఆత్మకథ ను రాశారు దాని పేరు ‘ఆత్మకథ’. ఇది 1946 లో రాయబడిన గ్రంథం.

## ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేస్తున్న జయవీర్



అనకాపల్లి : .పట్టణంలోని 18, 19, 20 వార్డులలో వైసీపీ నాయకులు దాడి జయవీర్ ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేపట్టారు. ఇంటింటికి తిరిగి ఆరోగ్యశ్రీ కార్డులు, విద్య దీవెన కార్డులు ఇవ్వడం జరిగింది. వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని ఆయనకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయం సెక్రెటరీ మహేష్, వార్డు అడ్మిన్ రమా మరియు సచివాలయం సిబ్బంది, వార్డు ఇంఛార్జి లు పి.యస్.కె నాయుడు, ఎం.బీమశ్, ఎ.సూరిబాబు, వి.ప్రసాద్, డి. జ్.నాయుడు మరియు వాలంటీర్లు ప్రసన్న, ప్రశాంత్, సుమంత్, జోష్న తదితరులు పాల్గొన్నారు.

## కవి సమయం

### నకిలీ ప్రేమ

యువత అంతా ప్రేమ అనే దీపం చుట్టూ
మిణుగురు పురుగుల వలే భ్రమణం
కని పెంచిన తల్లిదండ్రులను సైతం మోసం చేస్తూ
విద్య,విజ్ఞానాలను పంచే సరస్వతి ఆలయాలను
ప్రేమ కార్యాల పేరిట అపవిత్రం చెయ్యడం ఎంత ఘోరం ?
వీరిది ప్రేమ కాదు , ఇన్ ఫాచ్యుయేషన్ మాత్రమే
అశాశ్వతమైన శారీరక అందాల ఆకర్షణలో పడి
అదే ప్రేమనే భ్రమలో బ్రతుకుతూ
విలువైన కాలాన్ని, శక్తినీ వృథా చేసుకుంటూ
కలల ప్రపంచంలో బ్రతకడం బాధాకరం
విలువైన నిజాన్ని తెలుసుకున్న నాటికి
స్వప్న సౌధం కూలిపోయి భవిష్యత్తు
అంధకార బంధురమై అంతా అగమ్యగోచరం గా అనిపించును
అప్పటికే చేజారిపోయిన జీవితాన్ని చూసుకుంటూ
దు:ఖించడం తప్ప చేయగలిగిందేమియూ లేదు.

కవిత రచన :
సి.ప్రతాప్

## సంకీర్తన

# అదే సుబ్రహ్మణ్యస్వామి మహిమ!



భక్తుల కోరికలను నెరవేర్చడం కోసం సుబ్రహ్మణ్య స్వామి వివిధ ప్రదేశాల్లో అవతరించాడు. అలాంటి విశిష్టమైన క్షేత్రాల్లో ఒకటి అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం ‘కోటంక’ గ్రామంలో దర్శనమిస్తుంది. ఇక్కడి సుబ్రహ్మణ్య స్వామి మహి మాన్వితుడని భక్తులు విశ్వసిస్తుంటారు. ఇక్కడ స్వామి స్వయంభువుగా వెలిశాడనీ .. పూర్వం స్వామి సర్ప రూపంలో మహర్షులకు దర్శనమిస్తూ వుండేవాడని చెబుతుంటారు.

ఇక్కడ స్వామివారి సన్నిధిలో పాతాళగంగ వుంది. ఆనాటి నుంచి ఈనాటి వరకూ ఇందులోని నీటి ధార తగ్గకపోవడం విశేషంగా చెప్పుకుంటూ వుంటారు. ఇది స్వామివారి మహిమగా విశ్వసిస్తూ వుంటారు. ఈ నీటిని స్వామివారి అభిషేకానికి ఉపయోగిస్తారు. పాతాళ గంగలోని నీటిని తీర్థంగా స్వీకరించడానికి భక్తులు మరింత ఆసక్తిని చూపుతారు.

ఈ నీటిని తీర్థంగా స్వీకరించడం వలన, దీర్ఘకాలిక వ్యాధులు తగ్గుముఖం పడతాయని అనుభవపూర్వకంగా చెబుతుంటారు. వివాహం విషయంలోను .. సంతాన భాగ్యం విషయంలోను ఆలస్యమవుతున్నప్పుడు, ఈ స్వామిని దర్శించుకుని మనసులో మాట చెప్పుకుంటే ఆ కోరిక నెరవేరుతుందని అంటారు. ఈ క్షేత్రంలో అడుగుపెట్టడం వలన సమస్త దోషాలు తొలగిపోతాయనీ, పుణ్యఫలాలు చేకూరతాయని చెబుతారు. విశేషమైన పర్వదినాల్లో స్వామివారిని దర్శించుకునే భక్తుల సంఖ్య ఎక్కువగా వుంటుంది. ఆహ్లాదకరమైన ఈ క్షేత్రాన్ని దర్శించడం వలన మనసుకు ఎంతో ప్రశాంతత లభిస్తుంది.

# శివలింగారాధన ఫలితం!

పరమశివుడు లింగరూపంలో ఆవిర్భవించి, భక్తులచే పూజాభిషేకాలు అందుకుంటున్నాడు. శివలింగారాధన వలన విశేషమైన ఫలితాలు కలుగుతాయని ఆధ్యాత్మిక గ్రంధాలు చెబుతున్నాయి. బంగారం .. వెండి వంటి లోహపదార్థాలతో తయారు చేయబడిన శివలింగాలను, బాణలింగం .. స్పటిక లింగం వంటి వాటితో రూపొందించబడిన శివలింగాలను పూజించడంవలన విశేషమైన ఫలితాలు కలుగుతాయని చెప్పబడుతోంది. మట్టితోను .. వెన్నతోను .. పిండితోను ఇలా వివిధ రకాల పదార్థాలతో తయారుచేయబడిన శివ లింగాలను ఆరాధించడం వలన, పుణ్య రాశి పెరుగుతుంది. మనసులోని కోరికలను బట్టి ఆయా శివలింగ రూపా లను పూజించవలసి వుంటుంది. సాధా రణంగా చాలామంది ఆరోగ్యాన్ని .. ఐశ్వ ర్యాన్ని కోరుకోవడం జరుగుతూ వుంటుంది. ఆనందకరమైన జీవితాన్ని గడపడానికి



ఐశ్వర్యం .. ఆరోగ్యం రెండూ అవసరమే. అందువలన వాటిని కోరుకోవడం జరుగుతూ వుంటుంది.‘పటిక బెల్లం’తో తయారు చేయబడిన శివలింగాన్ని పూజించడం వలన, ఆరోగ్యం కలుగుతుందని చెప్పబడుతోంది. ఇక ఐశ్వర్యాన్ని కోరుకునేవారు ‘కపిల గోవు’ పేడతో చేసిన శివలింగాన్ని ఆరాధించవలసి ఉంటుంది. అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ శివలింగాలను పూజించడం వలన, ఆశించిన ఫలితం తప్పక లభిస్తుందని స్పష్టం చేయబడుతోంది.

# సచివాలయాన్ని సందర్శించిన ఎంపీడీవో



నాతవరం : మండలంలో చెర్లోపాలెం సచివాలయాలన్ని గురువారం నాతవరం ఎంపిడిఒ ఎల్.యాదగిరీశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయాల్లో వచ్చే ప్రజల ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఎటువంటి ఇబ్బంది ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.


టైలర్స్ డే శుభాకాంక్షలు
కస్టమర్ దేవుళ్లు, మిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులకు
టైలర్స్‌డే సందర్భంగా శుభాకాంక్షలు
SHOBHAN TAILORS
Ramakrishna Nagar, VSP-16
Master : D.A., Rao
Cell : 99856 71537
93470 56953

కస్టమర్ దేవుళ్లు, మిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులకు
టైలర్స్‌డే సందర్భంగా శుభాకాంక్షలు
Gowri Sankar
VIJAYAWADA'S yax TAILORS
Beside Dhavala Homeo
Near Jagadamba Jn., VSP - 02
Ph : 2706949 Cell : 94415 16699

టైలర్స్ డే శుభాకాంక్షలు
కస్టమర్ దేవుళ్లు, మిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులకు
టైలర్స్‌డే సందర్భంగా శుభాకాంక్షలు
లియో టైలర్స్
సంఘం ఆఫీస్సు బస్సుస్టాప్, అక్కయ్యపాలెం, మెయిన్‌రోడ్డు, విశాఖపట్నం - 16
99669 08202, 90307 37308

టైలర్స్ డే శుభాకాంక్షలు
కస్టమర్ దేవుళ్లు, మిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులకు
టైలర్స్‌డే సందర్భంగా శుభాకాంక్షలు
Sunny Tailors
Dondaparthi, Akkayyapalem Road, VSP- 16
Gents Tailors
K. SATYANARAYANA
90520 78876

Happy Tailors Day Greetings
Master : Damodara Rao
Sri Sai Lalitha
Safari Tailors
Akkayyapalem, Visakhapatnam -16
70957 15269

టైలర్స్ డే శుభాకాంక్షలు





శ్రీమతి & శ్రీ బంటుపల్లి సూర్యనారాయణ, సత్యవతి
28వ వార్డు టీడీపీ అధ్యక్షులు
మాజీ కార్పొరేటర్

Happy Tailors Day Greetings






JUKI, JACK BROTHER, USHA SINGER, SHIELA HAWKINS, FUTURA
ANDHRA MACHINES AGENCIES
PRAKASARAOPETA DABAGARDENS
VISAKHAPATNAM
Ph No : 9848812365, 0891-2745899


# ప్రతీ విద్యార్థికి ఉపాధి కల్పన జరగాలి

వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి



ఉపాధి అవకాశాలు పొందిన విద్యార్థులతో వీసీ ప్రసాదరెడ్డి

ఆంధ్రవిశ్వవిద్యాలయం : ప్రతీ విద్యార్థికి ఉపాధిని అందించే దిశగా కృషిచేస్తున్నామని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. వర్సిటీ నుంచి సిబానాటెక్ సంస్థలో ఉపాధిని సాధించిన విద్యార్థులను ఆయన గురువారం ఉదయం అభినందించారు. పరిపాలనా రాజధానిగా రూపుదిద్దుకుంటున్న విశాఖకు అనేక సంస్థలు రావడం, ఉపాధిని కల్పించడం జరుగుతుందన్నారు. రాజధాని ఏర్పాటు జరగడం ద్వారా ఆంధ్ర విశ్వ విద్యాలయం విద్యార్థులకు మెరుగైన అవకాశాలు లభిస్తాయన్నారు. గత రెండు రోజులుగా జరిగిన ప్రాంగణ నియామకాలలో సాఫ్ట్‌స్కిల్స్, జియా లజీ, ఎమ్మెస్సీ, ఎం.ఏ విభాగాలకు చెందిన 18 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. వీరికి నియామక పత్రాలను వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అందించి, అభినందించారు. ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి కలలు సాఫల్యం అవుతున్నాయని, విభిన్న సంస్థలు విశాఖకు తరలడంతో పాటు ఏయూ విద్యార్థులకు ఉపాధి లభించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఏయూ సాఫ్ట్‌స్కిల్స్ శిక్షకుడు డాక్టర్ చల్లా క్రిష్ణవీర్ అభిషేక్‌ను ఉపకులపతి అభినందించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, సిబానా టెక్ ఎండి బాలాజీ, గాంధీ అధ్యయన కేంద్రం సంచా లకులు ఆచార్య టి.శోభశ్రీ, డాక్టర్ సూరిబాబు, డాక్టర్ ఆశా తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ఆర్ కిశోర వికాసం కార్యక్రమం




మాట్లాడుతున్న హెచ్ఎం మూర్తి

గొలుగొండ : వైయస్సార్ కిషోర్ వికాసరా3 కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన జోగుంపేట పాఠశాలలో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జోగంపేట హెచ్ఎం మూర్తి బాలికలు తగిన సూచనలు తెలియజేశారు. 12 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాల వయస్సు గల బాలికల ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని వారికి సూచించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సచి వాలయ సిబ్బంది, గొలు గొండ వైద్యశాఖ సిబ్బంది, జోగంపేట అంగన్వాడీ కార్యకర్త నాగలక్ష్మి, ఎర్రవరం భ్రమరాంబిక, శ్రీరాంపురం లక్ష్మి, జెడ్పీహెచ్ స్కూల్ హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో

# స్వాతంత్ర సమరయోధులుచంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి



విశాఖపట్నం : స్వాతంత్ర సమరయోధులు చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతిని పురస్కరించుకొని భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భారతీయ జనతా యువమోర్చా జాతీయ కార్య వర్గ సభ్యులు సురేంద్రమోహన్ మాట్లా డుతూ స్వాతంత్ర సాధన లో చంద్రశేఖర్ ఆజాద్ పాత్ర విశేషమైనదని, అతి చిన్న వయసులోనే దేశం కోసం పోరాడి నిలిచిన మహ నీయుడని, యువత ఆజాద్‌ని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కాళ్ల అశోక్ కుమార్, కొప్పుల రామ్ కుమార్, పద్మజా, నరేంద్ర, విజయలక్ష్మి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 2న సమాచార హక్కు చట్టంపై సమావేశం

గొలుగొండ : ప్రజాస్వామ్య పరిరక్షణ సమాచార హక్కు చట్టం పై మార్చి 2వ తేదీన పాయకరావుపేట మండల్ పరిషత్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టంపై సమావేశం నిర్వహించడం జరుగుతుందని సమాచార హక్కు చట్టం జిల్లా అధ్యక్షులు సింహాద్రి రాము, ఎస్ఎస్.రామ్మూర్తి తెలిపారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. గత నెల 19, 20 తేదీల్లో విజయవాడ రైల్వే కళాక్షేత్రంలో రాష్ట్ర అధ్యక్షులు కెవి.నారాయణ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంపై చర్చించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఉన్న సమాచార హక్కు చట్టం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు హాజరు కావాలని పేర్కొన్నారు.

## సత్యదేవ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా

# రామ్మోహన్‌రావు బాధ్యతలు స్వీకరణ



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం దేవస్థానం ఆద్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ సత్యదేవ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఈయన గతంలో ఇదే కళాశాలలో ఫిజిక్స్ లెక్చరర్‌గా సేవలు అందించారు. అంధుడైన లెక్చరర్ రామ్మోహన్ రావు ప్రిన్సిపాల్ గా బాధ్యతలు స్వీకరించడం పలువురిని ఆశ్చర్యపరచింది. రామ్మోహన్ రావును కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు అభినందించారు.

## ఈ నెల29న
# సైకాలజిస్టుల నియామకాలు

ఆంధ్రవిశ్వవిద్యాలయం : సైకాలజీ విభాగంలో ఈ నెల 29వ తేదీన స్కూల్ కౌన్సెలర్, సైకాలజిస్టుల నియామకాలకు ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు సైకాలజీ విభాగాధిపతి ఆచార్య ఎం.వి.ఆర్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఏ, ఎమ్మెస్సీ సైకాలజీ కోర్సును పూర్తిచేసిన వారు నేరుగా ప్రాంగణ నియామకాలకు హాజరు కావచ్చునన్నారు. పాఠశాలల్లో కౌన్సెలర్లు, సైకాలజిస్టులుగా నియామకాలకు 29వ తేదీ ఉదయం 10 గంటలకు ఈ ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తున్నామన్నారు. పూర్తి వివరాలకు సైకాలజీ విభాగంలో సంప్రదించాలని సూచించారు.

## మణిభూషణ్ దర్శకత్వంలో
# 'కృషి' వ్యవసాయ చిత్రం ఆవిష్కరణ



విశాఖపట్నం : నగరానికి చెందిన ప్రముఖ పర్యాటక మరియు చిత్ర నిర్మాణ స్వచ్ఛంద సంస్థ డిజిటల్ వీడియోస్ మరియు విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్మించిన వ్యవసాయ ఆధారిత చిత్రం 'కృషితో నాస్తి దుర్భిక్షం' ...రైతులకు అవగాహన కల్పించే ఈ చిత్రాన్ని కృషి విజ్ఞాన కేంద్రం, రాస్తా కుంటుబాయ్, కూరుపాం మండలం, విజయనగరం జిల్లా... వారి సేవలు కళ్ళకు కట్టినట్లుగా చిత్రీకరించి... చూపించే ప్రయత్నమే ఈ చిత్రం... వ్యవసాయం లో మెళకువలు , ఎరువుల యాజమాన్యం, వాతావరణం మరియు భూసార పరీక్షలు, పండ్లతోటల నిర్వహణ, నాటు కోళ్లు, పెరటి తోటల పెంపకం, గోవులు, పెరటి జాతి కోళ్ల పెంపకం... సమగ్ర యాజమాన్య పద్ధతులు ఇవన్నీ కూడా ఒక 20 నిమిషాల నిడివి గల చిత్రంలో పొందుపరచామని వ్యవసాయం గూర్చి ఏమైనా సలహాలు కావాలన్న 9848418582 ను సంప్రదించాలని...రేపు ఢిల్లీలో జరగబోయే జాతీయ రైతుల సదస్సులో ఈ చిత్ర ప్రదర్శన ఏర్పాటు చేశామని... చిత్ర దర్శకుడు మరియు రచయిత శ్రీ ఆర్.మణి భూషణ్ గారు తెలిపారు.ఈ సందర్భంగా ఈ చిత్ర వీడియో డీవీడీ లనీ వారి కార్యాలయంలో ముఖ్య అతిధి డాక్టర్ చిన్నం నాయుడు, అమూదలవలస మరియు డాక్టర్ కే.టి. రావు, ప్రోగ్రాం కో ఆర్డినేటర్, కె.వి.కె, రాస్తా కుంటు బాయ్, వారి చేతుల మీదుగా ఆవిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గుణాదిత్య, నీరజ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## 25వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని
# 25లక్షల మొక్కలు నాటారు

### 2500 తరగతుల డిజిటలీకరణ లక్ష్యాన్ని నిర్దేశించుకున్న హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్

విశాఖపట్నం: 25వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ దేశవ్యాప్తంగా 25 లక్షల మొక్కలను నాటనుంది మరియు 2500 ప్రభుత్వ పాఠశాలల్లో తరగతి గదులను డిజటలైజ్ చేయనుంది. వీటిని చపరివర్తన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తుండగా, వచ్చే రెండేళ్లలో దీన్ని పూర్తి చేయనుంది. పరివర్తన్ అనేది సామాజిక మార్పుల కోసం బ్యాంకు నిర్వహిస్తున్న కార్యక్రమం కాగా, పర్యావరణం, సామాజిక మరియు పాలన వలయాల్లో పని చేస్తోంది. ముంబయిలోని డా.బాబా సాహెబ్ అంబేద్కర్ మునిసిపల్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ ఆదిత్యపురి 25 లక్షల మొక్కల్లో మొదటి మొక్కగా జామ మొక్కను నాటారు. పాఠశాలలో డిజిటల్ తరగతిని కూడా ఆయన ప్రారంభించారు. ముంబయిలో బ్యాంకు గుర్తించిన 150 పాఠశాలల్లో ఇది ఒకటి. 'స్వచ్ఛ పరిసరాలు మరియు స్మార్ట్ తరగతులకు ఎటువంటి ప్రత్యామ్నాయం లేదు. ఈ రెండూ మన దేశానికి మనం కోరుకున్నట్లు ప్రపంచ శక్తిగా మారేందుకు అత్యవసరం. గత 25 ఏళ్లుగా మేము ఉంటున్న సమాజానికి, తిరిగి కొంత మేలు చేసే ప్రయత్నమని, దేశంపై మాకున్న ప్రేమకు ఇది ఒక నిదర్శనమని' పురి తెలిపారు.

'డిజిటల్ తరగతులు లెర్నింగ్‌ను ఆసక్తిదాయకమైన మరియు కమ్యూనికేషన్ ఆదారితం చేయడమే కాకుండా కర్బన ఉద్గారాలను వెలువరించడం తక్కువ చేస్తుంది. అలానే 2022 నాటికి దాన్ని మేము 10% తక్కువ చేసేందుకు కట్టుబడి ఉన్నామని' హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ గ్రూప్ హెడ్ ఆశిమా భట్ తెలిపారు.

## అంగవైకల్యం
# ధ్రువీకరణ పత్రాల జారీ

యానాం : స్థానిక యానం ప్రభుత్వాసుపత్రిలో మార్చి 3వ తేదీన కంటి చూపునకు సంబంధించిన నఅంగవైకల్య ధ ృవీకరణ పత్రాలు జారీ చేయనున్నట్లు ఆసుపత్రి సూపర్డెంట్ కె.సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. నేటి నుంచి వారం రోజులపాటు జరుగు నేత్ర వైద్య శిబిరంలో భాగంగా చివరి రోజు మార్చి3వ తారీఖున కంటి చూపునకు సంబంధించిన అంగవైకల్య ధ్రువీకరణ పత్రాలు జారీ చేయనున్నారు. వీటి కొరకు ముందు రోజు మార్చి 2వ తేదీన తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ధ్రువీకరణ పత్రాల కొరకు తమ వెంట ఆధార్ కార్డు, రేషన్ కార్డుల జిరాక్సు లను రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటో లను కూడా తీసుకు రావాలని తెలిపారు.

# మందుబాబులకు జైలుశిక్ష

పరవాడ : స్టీల్ ప్లాంట్ ట్రాఫిక్ సిఐ డి.బంగారుపాప అద్వర్యంలో పరవాడ మండలములోగల వివిధప్రాంతాల్లో మద్యం సేవించి వాహనము నడుపుతూ పట్టుబడిన అరుగురికి కోర్టు జైలుశిక్ష విధించింద

ని పరవాడ ట్రాఫిక్ ఎస్ఐ కె. రామకృష్ణతెలిపారు. గురువారము అయన విజయభాను ప్రతినిదితో మాట్లడుతూ మండలములో మద్యంసేవించిపట్టుబడిన అరుగురులో ఇద్దరికీ ఐదురోజులు, నాలుగురికి రెండురోజులు జైలుశిక్షవిదించిందనీ తెలిపారు.

**IN THE HONOURABLE COURT OF THE VII ADDITIONAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM**
**I.A.No.1894/2017 IN O.S.No.541/2017**

Between:
**Smt. Kapalli Venkata Lakshmi Narasamma Babaji and 8 others** ...Petitioners/Plaintiffs
And :
**ATC Telecom Infrastructure Pvt. Ltd., Haryana, India and 2 others** ...Respondents/Defendants

To
**Defendant No.1:**
ATC Telecom Infrastructure Pvt. Ltd., Haryana, registered office at Plot No. B-15,1st Floor, Sector-32, Gurgaon-122001, Haryana, India.
**Defendant No.2:**
ATC Telecom Infrastructure Private Limited Corporate Office and Circle Office D.No.1-8-304, 307/308/444, 4th floor, Gowra Plaza, Sardar Patel Road, Begumpet, Secunderabad-500003, rep., by its Authorized Signatory. Mr.Nomula Prasad S/o Ranga Rao.
**Defendant No.3:**
Sri Kommana Mahendra owner of the premises bearing D.No.58-20-16/2, APSEB Colony, Butchirajupalem, Visakhapatnam-530027.

Whereas the above plaintiffs have filed the above suit against all of you for the reliefs mentioned therein. The petitioners/plaintiffs have filed the above I.A. also for the relief mentioned therein. Whereas it is found to the satisfaction of Honourable Court that all of you have been evading consistently the receipt of summons in the above I.A. Hence, the Honourable Court was pleased to direct substitute service of summons to all of you by way of publication in this newspaper.

Take notice that in the above proceedings all of you are hereby directed to appear before the **Honourable VII Additional Senior Civil Judge at Visakhapatnam on 11-03-2020 at 10.30 A.M** either in person or through an Advocate failing which the hearing will take place in your absence.

(By order of the Hon'ble Court)

**TATAVARTHY LAW CHAMBERS**
**T.V.S.K.Kanaka Raju**
**D.Appa Rao,**
**Advocates,**
**8-44-31, 3rd Cross Road, Vidya Nagar, A.U. Post,**
**Visakhapatnam**
**Mobile: +91-9849595197**

**IN THE HON'BLE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE, AT : VISAKHAPATNAM**
**O.S.451/2019**

Between:
**Surabhi Sujatha** …Plaintiff
And:
**G.Ravi Kumar** …Defendant

**SUIT SUMMON**

To,
**The Defendant :**
**G. Ravi Kumar,** S/o. Vasanth Kumar,
Hindu, aged about 54 years,
R/at. D.No. 53-14-12, Maddilapalem,
Visakhapatnam.

Take notice that the above named plaintiff has instituted the above suit against you for a sum of **Rs.6,81,333/-** with interest and costs. You are hereby summoned to appear in the above court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above suit on **11-03-2020 at 10.30 A.M.** In default of your appearance on that day the suit will be heard and determined in your absence.

**ADAPA VENKATESWARA RAO,**
Advocate,
D No. 44-45-35, Narendra Nagar,
Visakhapatnam-16.

**IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM**
**O.S.74/2019**

**Between:**
**Golagana Simhadri & 7 others** ...Plaintiffs
**And:**
**Bommidi Suryanarayana & 11 others** ...Defendants

**NOTICE**

**To**
**D4 : M/s Karthika Marine Products rep.by its Proprietor Puthuppulathu Gopal Mohanan, S/o.late C.K.Gopala, 54 yrs, R/at D.No.11-2-9/C, Daspalla Hills, Visakhapatnam.**

Please take notice that the above named plaintiff has instituted the above case against you and the same stands posted to **13-03-2020** for your appearance, on that day at **10-30A.M.** you should appear before the aforesaid Honourable Court either in person or through an Advocate without fail, else the matter will be determined in your absence ex-parte.

**K. Trinadha Rao**
**K.V.S.Bharathi**
**Advocates,**
**Bheemunipatnam**
**Visakhapatnam**
**Cell : 9989721370**

# చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి



చిన్నారులతో మాట్లాడుతున్న సిడిపిఒ రమణి

గొలుగొండ : చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని నర్సీపట్నం ఐసిడిఎస్ సిడిపిఒ జివి.రమణి అన్నారు. మండలంలో ఏఎల్‌పురంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను గురువారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె కేంద్రాలలో చిన్నారుల విద్యాబోధనను పరిశీలించారు. చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని పరిశీలించారు.

కార్యకర్తలు కేంద్రాల్లో నిర్వహిస్తున్న రికార్డులను తనిఖీలు చేశారు. కేంద్రాల్లో ఉన్న పౌష్టికాహార నిల్వలను పరిశీలించి, రికార్డు లకు నిల్వలకు సరిపోయే లేదోనని పరిశీలించారు. గర్భిణీలకు, బాలింతలకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం, ఆరోగ్య విద్య అందించాలని కార్యకర్తలకు సూచించారు. చిన్నారులతో అభినయ గేయాలు చేయించారు. ఈ కార్య క్రమంలో సూపర్‌వైజర్ భాస్కర్ కుమారి, అంగన్వాడీ కార్యకర్తలు మంగతాయి, భవాని, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సత్యదేవుడ్ని దర్శించిన డిసిసిబి ఛైర్మన్



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివార్ని గురువారం తూ.గో.జిల్లా డిసిసిబి ఛైర్మెన్ అనంత ఉదయ భాస్కర్ కుటుంబ సమేతముగా శ్రీ స్వామివార్ని దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ మర్యాదలతో ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీర్వాదములు అందజేయగా ఆలయ అధికారులు స్వామి వారి ప్రసాదమును అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్లు అనకాపల్లి.ప్రసాద్,లక్ష్మణ స్వామి, గొల్లు సత్యనారాయణ, ఆలయ పర్యవేక్షణ అధికారి పోల్నాటి లక్ష్మీనారాయణ, స్థానిక వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయవరపు భాస్కరరావు, కొండపల్లి అప్పారావు, దడాల సతీష్, తాటిపాక కృష్ణ, ఆర్లి సూరిబాబు మరియు స్థానిక డిసిసిబి బ్యాంక్ అధికార ప్రతినిధులు పాల్గొన్నారు.

# 600 కేజీల గంజాయి పట్టివేత



పట్టుబడిన గంజాయి

నర్సీపట్నం : నర్సీపట్నం మండలం గబ్బాడ వద్ద ఎక్సైజ్ బోర్డర్ మొబైల్ పెట్రోలింగ్ పార్టీ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించిన 600 కిలోల గంజాయి పట్టుకున్నారు. నర్సీపట్నం ఎక్సైజ్ బోర్డర్ మొబైల్ పెట్రోలింగ్ పార్టీ (బీఎంపిపి) సీఐ ఎం.విజయలక్ష్మి అందించిన వివరాల ప్రకారం నర్సీపట్నం మండలం గబ్బాడా వద్ద ముందుగా వచ్చిన సమాచారం పై వాహనాలు తనిఖీ చేస్తుండగా చింతపల్లి ఏజెన్సీ నుండి వస్తున్న యుపి16 సిటీ 4505 నెంబరు గల ఐచర్ వ్యాన్‌ను అపి తనిఖీ చేశామన్నారు. ఖాళీ టైర్‌ల మద్య 10 కేజీల ప్యాకింగ్ చేసిన 60 ప్యాకెట్లు సుమారు 600 కిలోల గంజాయి గుర్తించామన్నారు. దీని విలువ సుమారు 30 లక్షలు ఉంటుందని అన్నారు. వ్యాన్‌లో గంజాయిని తరలిస్తున్న ఇద్దరు ముద్దాయిలను అదుపులోకి తీసుకొని గంజాయి వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు.

# ఘనంగా కృష్ణారెడ్డి పుట్టినరోజు వేడుకలు





అమలాపురం : రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు పినిపే కృష్ణా రెడ్డి పుట్టిన రోజు వేడుకలను కామనగరువు స్వగృహంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ సామాజిక వేత్త, ఉదయ్ ఇనఫ్రా ప్రాజెక్టు అధినేత, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంచే రమణారావు పాల్గొని కృష్ణారెడ్డిచే కేక్‌ను కట్‌చేయించి, పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్‌లో మరిన్ని పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవాలని రమణారావు ఆకాక్షించారు.

కృష్ణారెడ్డికి శుభాకాంక్షలు తెలియ జేసినవారిలో సాధనాల శ్రీను, నక్కా సంపత్‌కుమార్, అధిక సంఖ్యలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సైన్స్ క్విజ్





యానాం : స్థానిక యానాం గిరియం పేట గ్రామం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు సైన్స్ క్విజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రాంతీయ విద్యాశాఖ అధికారి కాలే సాయినాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని ప్రాంతీయ స్థాయి సైన్స్ క్విజ్ కార్యక్రమం చేపట్టినట్టు పేర్కొన్నారు. ఈ క్విజ్ లో పాల్గొని విద్యార్థులు మరింత విజ్ఞానం పెంచుకోవాలన్నరు. యానాం ప్రాంతం లోని 13 పాఠశాలల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులకు సైన్స్ పై అవగాహన ,శాస్త్రీయ ద ృక్పథం పెంపొందించుటకు ఈ క్విజ్ కార్యక్రమంనిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దంగేటి త్రిమూర్తులు అన్నారు .ఈ క్విజ్ ఓరల్ ,విజువల్ విధానంలో నిర్వహించారు.

ఈ క్విజ్ లో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు సర్వ శిక్ష అభియాన్ కోఆర్డినేటర్ కమిడి ప్రభాకర్ రావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# చెస్‌గ్రాండ్ మాస్టర్ ప్రత్యూషకు ఘన సన్మానం



నర్సీపట్నం : నర్సీపట్నం మండలం గబ్బాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం చెస్ ఇంటర్నేషనల్ గ్రాండ్ మాస్టర్ బి.ప్రత్యూషను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రత్యూష తండ్రి ప్రసాద్ మాట్లాడుతూ తన కుమార్తె ఈ స్థాయికి రావడానికి ముందు చాలా సమస్యలు ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. అయినప్పటికీ ఇంటర్నేషనల్ గ్రాండ్ మాస్టర్ కావడమే తన లక్ష్యంగా పెట్టుకొని సమస్యలను పట్టించుకోకుండా తన కుమార్తెను ప్రోత్సహించడం జరిగిందన్నారు. అనంతరం ప్రత్యూష తన 11వ సంవత్సరం నుండే చెస్ గేమ్స్‌లో పాల్గొనేందుకు ఒంటరిగానే విదేశాలకు వెళ్లటం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 46దేశాలు తిరిగి వివిధ ఇంటర్నేషనల్ మ్యాచ్‌లలో పాల్గొనుందన్నారు. చివరగా 2020 జనవరిలో ఇంగ్లాండ్‌లో జరిగిన మ్యాచ్‌లో విజయం సాధించి ఉమెన్ ఇంటర్నేషనల్ గ్రాండ్ మాస్టర్ అవార్డు సాధించిందని తెలియజేశారు. ప్రత్యూష ప్రస్తుతం అంతర్జాతీయంగా 120వ స్థానంలోను, మన దేశంలో 9వ స్థానంలోను, తెలుగు రాష్ట్రంలో 3వ స్థానంలో ఉందన్నారు. అనంతరం గ్రాండ్ మాస్టర్ ప్రత్యూష మాట్లాడుతూ తాను ఈ స్థాయికి రావడానికి తన తల్లిదండ్రుల ప్రోత్సహమే కారణమన్నారు. తన గ్రాండ్ మాస్టర్ అవార్డు పొందటానికి ముందు ఎన్నో అపజయాలను ఎదుర్కోవడం జరిగిందన్నారు. పట్టుదల, ఆత్మస్థైర్యంతో ఆడి ఈ స్థాయికి రాగలిగానన్నారు. పట్టుదల ఆత్మవిశ్వాసం అంటే ఏదైనా సాధించవచ్చునన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శరగడం ఆనందరావు మాట్లాడుతూ మా పాఠశాలకు ప్రత్యూష రావడం పిల్లల అదృష్టంగా భావిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చలపతి, ఆంజనేయవర్మ, నాగేశ్వరరావు, రాజారావు, రమణారావు, బివి.శ్రీనివాస్, పిడి నాగేశ్వరరావు, నర్సింహమూర్తి, శైలజ, రాఘవకుమారి, జ్యోతిర్మయిలు పాల్గొన్నారు.

# 'సాహితీ సౌరభాల'ను పుస్తక ప్రదర్శనలో పెట్టండి



రాజాం : రచయితల వేదిక ఐదవ వార్షికోత్సవం సందర్భంగా, ఆవిష్కరించిన 'సాహితీ సౌరభాలు' అనే 17 వ్యాసాల సంకలనాన్ని శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో త్వరలో జరగనున్న పుస్తక ప్రదర్శనలో పెట్టమని జిల్లాకలెక్టర్ నివాస్ కోరారు. గురువారం స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగిన రక్త దాన శిబిరాన్ని ఆయన సందర్శించారు.

ఆ కార్యక్రమానికి హాజరైన రా.ర.వే. నిర్వాహకుడు గార రంగనాథం కలెక్టర్‌కు 'సాహితీ సౌరభాల' ను అందిం చారు. దానిని పరిశీలించిన కలెక్టర్ గొప్ప సాహితీ విలువలు గల పుస్తకమని ప్రశంసించారు. పుస్తక ప్రదర్శనలో పెట్టి ఇతర సాహితీ వేత్తలకు అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉల్లాకుల నీలకంఠేశ్వరయాదవ్,రెడ్‌క్రాస్ ఛైర్మన్ జగన్మోహనరావు, కొత్తా సాయిప్రశాంత్, పెంకి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# దువ్వాడ విజ్ఞాన్ కళాశాలలో ఫార్మాస్యూటికల్ సెమినార్




గాజువాక : రెండు రోజుల పాటు జరిగే జాతీయ స్థాయి సదస్సుకు దువ్వాడ విజ్ఞాన్ ఫార్మాస్యూటికల్ కళాశాల వేదిక కానుంది.ఈ మేరకు కళాశాల లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రిన్సిపాల్ వై శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీకాంత్ వివరాలు తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 28,29 తేదీల్లో 11 వ జాతీయ ఇండియన్ ఫార్మాస్యూటికల్ అసోసియేషన్ స్టూడెంట్స్ కాంగ్రెస్-2020 సదస్సు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

సుమారు 3 వేల మంది విద్యార్థులు పాల్గొనే ఈ సదస్సులో ఫార్మాస్యూటికల్ డెవలప్మెంట్ పై చర్చిస్తారని, దీనివలన విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుంది అని అన్నారు.ఈ రంగంలో రాణించాలనుకునే వారికి రెండు రోజుల సదస్సు ఉపయోగపడుతుందన్నారు.దీనిలో భాగంగా 20 కి పైగా ప్రముఖ కంపెనీలు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నాయని ప్రాంగణ నియామకాల ద్వారా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించనున్నాయని తెలిపారు. సదస్సుకు ముఖ్య అతిథులుగా ఐ పి ఎ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఎ రామకిషన్, ఏయూ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పివిజిడి ప్రసాద్ రెడ్డి,విజ్ఞాన్ ఛైర్మన్ లావు రత్తయ్య,తదితరులు పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో కళాశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షాల నాయకులు కార్యకర్తలను బెదిరించడానికే

# వైసీపీ ప్రభుత్వం కంకణం కట్టుకుంది



భీమునిపట్నం : ప్రశాంత విశాఖపట్నంని కల్లోల నగరంగా మార్చడానికే వైసీపీ మంత్రులు, నాయకులు కంకణం కట్టు కున్నట్టు ఉందని భీమిలి డివిజన్ టిడిపి అధ్యక్షుడు గంటా నూకరాజు విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండు రోజుల ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా గురువారం ఉదయం ఎయిర్ పోర్ట్ కి వస్తున్నారని తెలుసుకొని పార్టీ నాయకులు, కార్యకర్తలు విశాఖపట్నం విమానాశ్రయంకి వెళ్లి తన అభిమాన నాయకుడికి స్వాగతం పలుకుటకు వెళితే పోలీస్ యంత్రా%శీ%గాన్ని అడ్డుపెట్టుకొని ఎక్కడికక్కడ ఆపించి ఆంక్షలు పెట్టడం సరికాదని గంటా నూకరాజు ఎద్దేవా చేసారు. ప్రతిపక్ష నేతగా ఉన్న వ్యక్తిని మర్యాదపూర్వకంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు కలుసుకొనుటకు ఇలాంటి ఆంక్షలు పెట్టడం సరికాదని, దీనినిబట్టి చూస్తుంటే వైసీపీ ప్రభుత్వం పాలనలో తప్పులు చేస్తుందని, గత ప్రభుత్వం అధికారంలో ఉండగా జగన్మోహన్ రెడ్డి 3వేల కిలోమీటర్ల పాదయాత్ర చేశారని, ప్రజాస్వామ్య వ్యవస్థను గుర్తించి అప్పటి నారా చంద్రబాబు నాయుడు పూర్తి రక్షణ కల్పించారని, అదే చంద్రబాబు నాయుడు ఇప్పుడు మీరు చేసినట్లు అప్పుడు ఆయన ఆలోచించి ఉంటే ఇంత స్వేచ్ఛగా పాదయాత్ర చేసి ఉండేవారా అని గంటా నూకరాజు ప్రశ్నించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో శాంతియుతంగా నిరసనలు తెలియజేయడం, పార్టీ నాయకులకు అభిమానంతో స్వాగతం పలకడం పరిపాటి అని కానీ మీరు చేస్తున్న ఈ దుశ్చర్యలు భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన డా.బి.ఆర్.అంబెడ్కర్ గారిని అవమానించినట్లే ఉందని ఇకనైనా ఇలాంటివి మానుకోవాలని హితబోధ చేసారు.ఈ ప్రభుత్వం ప్రతిపక్షాల నాయకులు కార్యకర్తలను బెదిరించడానికే కంకణం కట్టుకుందని, అందుకే కార్యకర్తల మీద అక్రమ కేసులు పెట్టడం, నాయకులు, గత ప్రభుత్వం మీద సిట్ అని చెప్పి డ్రామాలాడటం చేస్తున్నారని, గంటా నూకరాజు అన్నారు.

## “రేరా” చట్టం బహుళ ప్రయోజనం : దేవికుమార్

కాకినాడ: నిర్మాణ రంగంలో రియల్ ఎస్టేట్ రెగ్యులేషన్ యాక్ట్ (రేరా) ద్వారా బహుళ ప్రయోజనాలు పొందవచ్చని కాకినాడ చార్టెడ్ అంకౌంటెంట్స్ సమాఖ్య అధ్యక్షులు శ్రీ నాగం దేవీకుమార్ అన్నారు. రేరా 2016 చట్టంయొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ఈ చట్టం కొనుగోలుదారులకు, రియల్ ఎస్టేట్ ఏజెంట్లకు మరియు, రియల్ ఎస్టేట్ డెవల్పర్స్‌కు ఏవిధంగా మేలుచేస్తుందో విపులీకరించారు. స్థానిక ఎన్.ఎఫ్.సి.ఎల్. రోడ్డులో ఉన్న చార్టెడ్ అకౌంటెంట్స్ కార్యాలయంలో క్రైడాయ్ మరియు చార్టెడ్ అంకౌంటెంట్స్ సమాఖ్య సంయుక్త ఆధ్వర్యంలో రేరా చట్టంపై అవగాహనాసదస్సు ఘనంగా నిర్వహించారు. సదస్సులో రిసోర్సెస్ పర్సన్‌గా పాల్గొన్న నాగం దేవీ కుమార్ మాట్లాడుతూ ఇల్లు లేదా అపార్ట్‌మెంట్ కొనుగోలు చేసేటప్పుడు చట్టప్రకారం తీసుకోవల్సిన జాగ్రత్తలు మరియు ఇల్లు అపార్ట్‌మెంట్ నిర్మించేటప్పుడు బిల్డర్స్ మరియు అమ్మకందారులు తీసుకోవల్సిన జాగ్రత్తలు ఈ చట్టంలో సమగ్రంగా పొందుపర్చబడిందన్నారు. పెరుగుతున్న నగరాలలో గృహనిర్మాణాల సంఖ్య గణనీయంగా పెరుగుతోందని అందుకు అనుగుణంగా చట్టాలను అనుసరించి నిర్మాణాలు చేసినయెడల భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కావని లేనియడల కొనుగోలుదారుడు మరియు నిర్మాణ రంగదారుడు ఉభయులు అనేక సమస్యలను ఎదుర్కోవల్సి వస్తుందన్నారు. రేరా చట్టంద్వారా అనేక వెసులుబాటు కల్పించ బడిందని అయితే ఈ అంశాలు తెలుసుకోక పోవడంవల్ల నిర్మాణ రంగంలో సమస్యలు రావడం అనంతరం వాటి పరిష్కారానికి ఎక్కువ సమయం వెచ్చించాల్సి వస్తోందని దానివల్ల ఆర్థిక భారం పెరిగి బిల్డర్‌కు అనేక ఇబ్బందులు కలుగుతాయన్నారు. కార్యక్రమంలో చార్టెడ్ అంకౌంటెంట్స్ సమాఖ్య కార్యనిర్వాహ సభ్యులు కంటిపూడి సత్యన్నారాయణ రాజు, సి.వి.ఎన్. గంగారామ్, బోడా ఆనంద్, తాళ్ళూరి శ్రీనివాసరాజు, క్రైడాయ్ చైర్మన్ స్వప్నసౌధా చంద్రశేఖర్, అధ్యక్షులు వి.ఎస్.ప్రసన్న, కార్యదర్శి కె. విజయకృష్ణ మరియు రెండు సంస్థల సభ్యులు, రియల్ ఎస్టేట్ డీలర్లు, ఏజెంట్లు పాల్గొన్నారు. అనంతరం చార్టెడ్ అంకౌంటెంట్స్ సమాఖ్య అధ్యక్షులు దేవీకుమార్‌ను ఘనంగా సత్కరించి జ్ఞాపికను బహూకరించారు.

## ఎస్‌బిఐ ఆల్ ఇండియా ఇంటర్ సర్కిల్ ఫుట్‌బాల్ టోర్నమెంట్



విశాఖపట్నం: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫిబ్రవరి 24 నుండి ఫిబ్రవరి 28 వరకు విశాఖపట్నం రైల్వే ఫుట్బాల్ గ్రౌండ్స్‌లో ఆల్ ఇండియా ఇంటర్ సర్కిల్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ నిర్వహిస్తోంది. ఈ రోజు టోర్నమెంట్‌కు సెమీ-ఫైనల్ రోజు. మొదటి సెమీ-ఫైనల్ మ్యాచ్ కేరళ మరియు ఢిల్లీ సర్కిల్ జట్ల మధ్య జరిగింది. రెండు జట్లలోను అంతర్జాతీయ ఆటగాళ్లు ఉన్నారు. మ్యాచ్ చాలా ఉత్సాహంగా ప్రారంభమైంది. రెండు జట్ల ఆటగాళ్ళు అందరూ మంచి ఫామ్‌లో ఉన్నారు. కానీ కేరళ జట్టు ముందడుగు వేసింది. కేరళ ఆటగాళ్ళు డిఫెండింగ్ స్థితిలో ఉన్నారు. దాదాపు 10 సార్లు ఢిల్లీ గోల్ కీపర్ నైపుణ్యాన్ని ప్రదర్శించడం ద్వారా బంతిని అడ్డుకున్నాడు. మొదటి సగం సమయం ముగిసేలోపు, కేరళ జట్టు 29 వ నిమిషంలో మొదటి గోల్ సాధించింది. రెండవ భాగంలో, ఢిల్లీ జట్టు కేరళ జట్టుకి ఏమాత్రం తీసిపోకుండా వా రిని అద్భుతంగా డిఫెండింగ్ చేశారు. ఆ వెంటనే 2 వ మరియు 3 వ గోల్స్ కేరళ జట్టు 42 మరియు 44 వ నిమిషాల్లో చేసింది. ఉస్మాన్, మార్టిన్ జాన్ 2 గోల్స్ సాధించారు, ఇది కేరళ జట్టును విజయపథాన నిలబెట్టింది. ఢిల్లీ జట్టుకు చెందిన ఉజ్వాల్ బారువా గోల్ కీపర్‌గా అసాధారణ ప్రదర్శన కనబరిచాడు మరియు అతను మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. మాడ్యూల్ డిజిఎం శ్రీ వై సత్యనారాయణ ప్రసాద్ మ్యాచ్ అంతా వీక్షిస్తూ మ్యాచ్ ను ఉత్కంఠతో ఆస్వాదించారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును ఆయన మిస్టర్ ఉజ్వాల్ బారువాకు అందజేశారు.

రెండవ సెమీ ఫైనల్ హైదరాబాద్ మరియు ఈశాన్య సర్కిల్ మధ్య జరిగింది. రెండు జట్లలో అంతర్జాతీయ ఆటగాళ్ళు ఉన్నారు. ఈశాన్య సర్కిల్ నుండి మిస్టర్ దుర్జయ్ కుమార్ బ్రహ్మ, మిస్టర్ దేబాసిస్కా మరియు మిస్టర్ రంజన్ దత్ మరియు హైదరాబాద్ సర్కిల్ నుండి మిస్టర్ క్విజర్ మరియు మిస్టర్ ఆనంద్ వంటి అంతర్జాతీయ ఆటగాళ్ళు ఉన్నారు. ఈ మ్యాచ్ చివరి వరకు ప్రేక్షకులకు అద్భుతమైన మరియు థ్రిల్లింగ్ అనుభవాన్ని అందించింది. కానీ చివరికి, హైదరాబాద్ జట్టు 53 వ నిమిషంలో గోల్ చేసి మ్యాచ్‌ను తనవైపుకు లాగుకుంది. హైదరాబాద్ సర్కిల్‌కు చెందిన మిస్టర్ రాక్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ లభించింది. రేపు, కేరళ మరియు హైదరాబాద్ సర్కిల్ జట్ల మధ్య ఫైనల్స్ జరుగుతా యి. చివరి మ్యాచ్ ను అమరావతి సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ అయిన శ్రీ మణి పల్వేశన్ వీక్షిస్తారు.

# విద్యావ్యవస్థలో సువర్ణ అధ్యాయానికి సీఎం జగన్ కృషి



### ఎంపీ వంగా గీతావిశ్వనాథ్

కాకినాడ: రాష్ట్రంలో విద్యార్థులకు నాణ్యతతో కూడిన ఉన్నత మైన విద్యను అందించేవిధంగా విద్యా వ్యవస్థను సువర్ణ అధ్యాయంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని కాకినాడ పార్లమెంట్ సభ్యురాలు వంగా గీతా విశ్వనాథ్ అన్నారు.

గురువారం బాలాజీ చెరువు సెంటర్ పి.ఆర్ గవర్నమెంట్ జూనియర్ కళాశాల నూతన భవన సంకుస్థాపనమహోత్సవానికి ఎంపి వంగా గీత, కాకినాడ సిటి శాసనసభ సభ్యులు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి,ఎస్.ఆర్.ఎం.టి చైర్మన్,ఎండి సారథిలు ముఖ్య అతిధులుగా పాల్గొని , శంకుస్థాపన కార్యక్రమాన్నినిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ సీఎం విద్యాభివృద్ధికి ,మౌళిక సదుపాయాలకల్పనకు మొదటి ప్రాధాన్యత ఇస్తు అనేక నూతన వరవడులు సృష్టిస్తున్నారన్నారు. విద్యార్థులు చదువుకొనే సమయంలో పరిస్థితులు ఏవి వారికి అటంకం కలిగించకుండా అమ్మ ఒడి, మనబడి నాడు -నేడు ,జగనన్న విద్యాదీవెన,వసతిదీవెన వంటి గొప్ప పథకాల అమలు చేయడం ద్వారా విద్యార్థులకు, తల్లిదండ్రులకు అండగా నిలిచి సియం అందరి మనసులలో మంచి స్థానం సంపాదించారన్నారు. సుమారుగా 125 సంవత్సరాల క్రితం నిర్మించిన భవణాలు పూర్తిగా శిథిలావస్తకు చేరుకోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని ఆమె తెలిపారు. ఈ నూతన భవన నిర్మాణానికి ఎంపి నిధుల నుండి రూ. 50 లక్షలు , ప్రముఖ పారిశ్రామిక సంస్థ ఎస్ఆర్ఎంటి విరాళంగా ఇచ్చిన రూ.50లక్షలతో రెండు బ్లాకులు నిర్మించడం జరుగుతుందన్నారు. నిర్మాణ పనులు నాలుగు నెలల లోనే పూర్తిచేసుకొని తిరిగి తరగతులు ప్రారంభించే నాటికి నూతన భవణాలు అందుబాటులోకి తీసుకురావడం జరుగు తుందని ఎంపి గీత తెలిపారు.కాకినాడ సిటీ శాసన సభ్యులు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ మాట్లాడుతూ విద్యార్ధులకు మంచి ఉన్నతమైన విద్యఅందించాలనే ఉద్దేశ్యంతో సీఎం జగన్ మోహనరెడ్డి విద్యా రంగాన్ని పూర్తిగా ప్రక్షాళణ చేస్తున్నారన్నారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్తిగా శిధిలమైనభవనాలతో దయనీయ పరిస్థితికి చేరుకుందని, వాటి స్థానంలో రెండు నూతన భవనాలు నిర్మించడం జరుగుతందన్నారు.ఎంపీ నిధులచే నిర్మించే బ్లాకుకు వంగా గీత,ఎస్ఆర్ఎంటి నిధులతో నిర్మించే బ్లాకుకు ఎస్ఆర్ఎంటి బ్లాకు అని నామకరంణం చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇవేకాకుండా విద్యార్ధులకు ప్రయోగశాలలు, మరుగు దొడ్లు, ఇతర మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో కాకినాడ మార్కెటింగ్ చైర్మన్ బెండ విష్ణుమూర్తి , జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.జిఎస్ఆర్ కృష్ణారావు, నక్కా రాజశేఖర్,అధ్యాపకులు టి.శ్రీరాంమూర్తి, జె.రాంబాబు, ఎన్.గోవిందు, కెవివి సత్యనారాయణ, కార్పోరేటర్లు చంద్రకళాదీప్తి, నల్లబిల్లి సుజాత, కళాశాల విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

## అనుకున్నది ఒక్కటి అయినది ఒక్కటి టీ సందడి




కాకినాడ: అనుకున్నది ఒక్కటి అయినది ఒక్కటి సినిమా టీం కాకినాడ లోసందడి చేసింది.సినిమా ప్రమోషన్‌లో భాగంగా అనుకున్నది ఒక్కటి అయినది ఒక్కటి మూవీ టీం కాకినాడలో పర్యటించి సందడి చేసింది. నగరంలోని వివిధ ఆలయాలను దర్శించుకున్న మూవీ టీం మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. కాలేజీలకు వెళ్లి సినిమా టీం ప్రమోట్ చేస్తూ సందడి చేస్తున్నామని,మంచి ఆదరణ చూపిస్తున్నారని మూవీ టీం సంతోషం వ్యక్తం చేశారు. కాకినాడ నగరంలోని. బోట్ క్లబ్ ఎదురుగాగల సురుచి స్వీట్ స్టాల్‌లో మీడియాతో మాట్లాడారు. ఈ సినిమాలో ప్రధాన పాత్రలలో హీరోయిన్లుగా ధన్య బాలకృష్ణన్, కోమలీ ప్రసాద్, సిద్ధి ఇద్నాని, త్రినాథ చౌదరి హీరోయిన్లుగా నటించారు.ఈ నలుగురు సినిమాలో హీరోలని, నలుగురు స్నేహితులు ఎదుర్కొన్న సమస్యలు, ఎలా బయట పడ్డారన్న అంశమే మూవీలో చూపిస్తున్నామని హీరోయిన్ ధన్యం బాలకృష్ణన్ అన్నారు. కామెడీ, ఎంటర్టైన్మెంట్, సస్పెన్స్ ఈ సినిమాలో వుంటుందని సినిమా సక్సెస్ చెయ్యాలని కోరారు. కాకినాడలో పర్యటించడం సంతోషంగా ఉందన్నారు. ఇక మరో హీరోయిన్ కోమలీ ప్రసాద్ మాట్లాడుతూ మితిమీరిన ఎంజాయ్ మెంట్ తర్వాత నలుగురు హీరోయిన్లు పడే ఇబ్బందులను ప్రధానంగా ఈ సినిమాలో చూపించారని... సినిమా చాలా బాగా వచ్చిందని అన్నారు. వాళ్ళు ఎలా ఆ సమస్యల నుంచి బయట పడతారు అనేది సినిమాలో ప్రధాన అంశంగా ఉంటుందని మరో హీరోయిన్ త్రిధా చౌదరి తెలిపారు.అందమైన కాకినాడ లో తొలి సారి సినిమా ప్రమోషన్ కోసం వచ్చామని.. మంచి రెస్పాన్స్ లభించిందని త్రిధా చౌదరి తెలిపారు. డైరెక్టర్ బాలు అడుసుమిల్లి మాట్లాడుతూ సినిమా కమర్షియల్, వినోదభరిత చిత్రంగా వస్తుందని... నలుగురు హీరోయిన్లు ఈ చిత్రంలో మంచి ప్రతిభ కనబరిచారని.. నలుగురు స్నేహితుల మధ్య కలిసి ఎంజాయ్ చేయడం తర్వాత సడన్‌గా వచ్చే సమస్యల నుంచి ఎలా బయటపడతారన్నది ప్రధానంగా చూపిస్తున్నామని తెలిపారు.ఈ చిత్రాన్ని థియేటర్లలో చూసి విజయవంతం చేయాలని డైరెక్టర్ బాలు ప్రేక్షకులను కోరారు.ఇప్పటికే ఈ సినిమా ట్రైలర్ సినిమా,మ్యూజిక్ ఇప్పటికే రిలీజ్ అయిందని.. ప్రేక్షకులు ట్రైలర్ కు మంచి స్పందన చూపిస్తున్నారన్నారు.ఈ సినిమా సమావేశంలో ప్రొడ్యూసర్లు హిమా వెలగపూడి, వేగి శ్రీనివాస్ ఇతర సినిమా యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

## మాలల మహా యుద్ధ భేరి విజయవంతం చేయాలి

### రాష్ట్ర మాల ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నక్కా చిట్టిబాబు



కాకినాడ : ఆంధ్ర మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు కొండబాబు సారథ్యంలో మార్చి1న కాకినాడ ఆనందభారతి మైదానంలో జరుప తలపెట్టిన మాలల యుద్ధభేరి కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని రాష్ట్ర మాల ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు నక్కా రాజశేఖర్ పిలుపు నిచ్చారు.ఆర్అండ్ బి అతిథిగృహం జిల్లా మాల ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పి.సత్యానందం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో రాజశస్త్రఖర్ పాల్గొని మాట్లాడుతూ జాతీయ మాల మహానాడు నేతలు పాల్గొనే ఈ సమావేశంలో దళిత ఉద్యోగులు భారీ స్థాయిలో హాజరు కావాలన్నారు. ఇటీవల విడుదలైన ఎస్సీ ఎస్టీ ప్రభుత్వ ఉద్యోగుల నియామక ,పదోన్నతులలో రిజర్వేషన్‌లు పాటించాల్సిన అవసరం లేదన్న తీర్పును ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా మాల మహానాడు నాయకులు ఉద్యోగులు ఎం.మనోజ్ఞ, జాన్సీ,నూకరాజు,ఎస్.చిరంజీవి,ఎన్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్ధి దశ అతి ప్రాముఖ్యమైనది: డా.ఉమర్ ఆలీషా

### ఉమర్ ఆలీషా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు



కాకినాడ /పిఠాపురం: జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలంటే విద్యార్ధి దశ ఎంతో ప్రాముఖ్యమైనదిని విద్యార్ధి దశలో శ్రద్ధా శక్తులతో విద్య నభ్యశిస్తే అత్యున్నత శిఖరాలు అధిరోహించ వచ్చని పీఠాధిపతి డా. ఉమర్ ఆలీషా అన్నారు.

తూర్పుగోదావరిజిల్లా పిఠాపురం ఆర్ఆర్‌బిహెచ్ఆర్ పాఠశాలలలో ఉమర్ ఆలీ షా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం కూలింగ్ఆర్.ఓ.వాటర్ ప్లాంట్‌ను డా.ఉమర్ ఆలీషా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో స్ఫూర్తి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి స్కూలుకు నెల రోజుల్లోనే చల్లని మంచినీరు ఏర్పాటు చేస్తామని మాట ఇచ్చానని అదే మాట ప్రకారం నెలరోజుల్లోగా ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు జరిగిందన్నారు, ప్రస్తుత పరిస్థితుల్లో వాతావరణం కలుషితంగా మారి శుద్ధ జలాలు లేక అందరూ రోగాల బారిన పడుతున్నారన్నారు. విద్యార్దులకు శుద్ధమైన మంచినీటిని అందించి కలరా, టైఫాయిడ్ వంటి రోగాలు రాకుండా పిల్లలకు మంచి విద్యతో పాటు మంచి ఆరోగ్యాన్ని కూడా అందించాలి అనే ఉద్దేశంతో ఆర్వో వాటర్ ప్లాంట్ ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ప్రారంభించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం లో పిఠాపురం పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ అబ్దుల్ నబీ, పాఠశాల హెడ్ మాస్టర్ వేణు గోపాల్, అహ్మద్ ఆలీషా, ఖలీల్ షా కొండేపూడి శంకర్రావు, అల్లవరపు నగేష్, రేఖ ప్రకాష్, సాన బోయిన కృష్ణ కుమార్ ,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్ధులు మంచి ఉత్తీర్ణతతో విజయం సాధించాలి : వైడిఆర్

కాకినాడ: రెడ్ క్రాస్ దివ్యాంగుల బాలుర పాఠశాల మరియు రెడ్‌క్రాస్ అంధుల పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్ధులకు బడే వాసు చార్టిబుల్ ట్రస్ట్‌ద్వారా అందించే పరీక్షా సామగ్రి రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ వైడి రామారావు చేతులమీదుగా పంపిణీచేసారు. గురువారం స్థానిక ప్రతాప్‌నగర్‌లో ఉన్న రెడ్ క్రాస్ దివ్యాంగుల బాలుర పాఠశాల లో ఈ సేవా కార్యక్రమాన్ని బడే వాసు చార్టిబుల్ ట్రస్ట్ చైర్మన్ బడే గోవిందరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో విద్యార్ధులకు వైడిరామారావు పరీక్ష సామగ్రి పంపిణీచేసారు. ఈ సందర్భంగా వైడిఆర్ మాట్లాడుతూ దివ్యాంగుల పిల్లలకు చేస్తున్న సేవలవల్ల మానసిక ఆనందంతోపాటు వారిలోను సమాజంలో ఉన్నవారు తమకు అండగా నిలుస్తున్నారన్న భావన కలుగుతుందని చెప్పారు. పిల్లలుకు ప్రతీఒక్కరు సహాయ సహకారాలు అందించడం ద్వారా వారిలో సమాజానికి దూరంగా బ్రతుకుతున్నామన్న భావన పాలద్రోలడానికి ఆస్కారం ఉంటుందన్నారు. విద్యార్ధులు మంచి ర్యాంకులను సాధించాలన్న ఆకాంక్షను వ్యక్తంచేస్తు ఈ పిల్లలు చదువులో మంచి ప్రతిభను కనబరుస్తున్నారని ఇటువంటి వారికి సేవా కార్యక్రమాలద్వారా చేయూతను ఇవ్వాల్సిందిగా పిలుపునిచ్చారు.

బడే వాసు చార్టిబుల్ ట్రస్ట్ చైర్మన్ బడే గోవిందరావు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా కలిగే ఆనందం అపారమని అందున దివ్యాంగుల పిల్లలకు సేవ చేయడం వరంగా భావిస్తున్నామన్నారు. మూగజీవాలపట్ల ఇప్పటికే తమ ట్రస్ట్‌ద్వారా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. వైడిఆర్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత దివ్యాంగుల బాలుర పాఠశాల మరియు అంధుల బాలికల పాఠశాలలో అనేక మౌళిక సదుపాయాలు కల్పించి పిల్లలకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటున్నారని తమ వంతు సహకారాన్ని మరింతగా అందజేస్తామని చెప్పారు. కార్యమ్రంలో పాఠశాలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

## భూసేకనణ యుదధప్రాతిపదికన పూర్తి చేయాలిఛీఫ్ సెక్రటరీ నీలం సహానీ



కాకినాడ : నవరత్నాలు-ఉగాది ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమం కొరకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ నీలం సాహ్ని జిల్లా అధికారులనుఆదేశించారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ నీలం సాహ్ని తూర్పు గోదావరి జిల్లాలోజరిపిన పర్యటనలో భాగంగా స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ ,జిల్లా అధికారులతో సమావేశమై నవరత్నాలు-ఉగాది ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమం కొరకు భూ సేకరణ,లేఅవుట్ల రూపకల్పన,లాటరీ ద్వారా లబ్ధిదారులకు కేటాయింపు తదితర అంశాలపై సమీక్షించి ఆదేశాలుజారీ చేశారు.సమావేశంలో జిల్లా కలెక్టర్ డి.మురళీధరరెడ్డి మాట్లాడుతూ ఉగాది ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమం కొరకు 2 లక్షల 10 మంది గ్రామీణ, లక్షా 20 వేల మంది అర్బన్ లబ్ధిదారులు నమోదు కాగావీరి కొరకు ప్రాథమికంగా 7700 ఎకరాల భూమి అవసర మౌతోందన్నారు.అయితే జిల్లాలో భూములకొరత, అధిక ధరలను దృష్టిలో ఉంచుకుని, స్థలాలు ఉన్నచోట్ల ప్లాట్లు, స్థలాభావం ఉన్న ప్రదేశాల్లో జి-ప్లస్‌శైలిలో ఇళ్లస్థలాల కేటాయింపుకు ప్రతిపాదించగా భూమి అవసరం 3,800 ఎకరాలకు తగ్గిందని తెలిపారు.ఇందులో దాదాపు 3100 ఎకరాలు ప్రభుత్వ స్థలాలు అందుబాటులో ఉండగా మరో 860 ఎకరాలకుభూ సేకరణ ప్రక్రియ చురుకుగా నిర్వహిస్తున్నామని తెలిపారు. భూ సేకరణ ప్రధానంగా ప్రభుత్వ భూములరిజంప్సన్, వలంటరీ లాండ్ అక్విజిషన్ ద్వారా నిర్వహిస్తున్నమని, తప్పనిసరైన చోట్లే కంపల్సరీ అక్విజిషన్‌చేపడుతున్నామని తెలిపారు.జిల్లాలో చిరకాలంగా వినియోగంలోని, ప్రస్తుతం అవసరం లేని 64 చెరువులద్వారా 50 ఎకరాల స్థలాలు అందుబాటులో ఉందని, ఈ భూములను ఇళ్ల స్థలాల కొరకు వినియోగించేందుకుఅనుమతించాలని కోరారు. కాకినాడలో గల 170 ఎకరాల సర్ ప్లస్ ఉప్పు భూములను ఇచ్చేందుకు సాల్ట్‌శాఖ అంగీకరించిదని, మరికొంత భూమి ఇచ్చేందుకు సంప్రదింపులు చేస్తున్నామని తెలిపారు. అలాగేనేమాంలోని 60 ఎకరాలు ఎపిఐఐసి భూములను ఇళ్ల స్థలాల కొరకు సేకరించేందుకు చర్యలు చేపట్టామన్నారు. 24,864 మంది లబ్ధిదారులకు టిడ్ కో గృహాలు కల్పించనున్నామని తెలియజేశారు.అనంతరం చీఫ్ సెక్రటరీ నీలం సాహ్ని మాట్లాడుతూ ఇళ్ల స్థలాల పంపిణీ తేదీ సమీపిస్తున్నందున, సమయం ఏమాత్రం కోల్పోకుండా జిల్లాలో భూ సేకరణ ప్రక్రియను చురుకుగానిర్వహించాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల స్థలాల భూ సేకరణ సంత ృప్తికరంగా ఉందని, అయితే అర్బన్ ప్రాంతాల్లో సేకరణప్రక్రియ వేగాన్ని మరింత ముమ్మర పరచి సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా కాకినాడ,రాజమండ్రి, తుని పట్టనాల్లో సేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసే అంశంపై ప్రత్యేక ద ృష్టిసారించాలన్నారు. భూ సేకరణకు అవసరమైన నిధుల విడుదలతో బాటు, నిరుపయోగంగా ఉన్నవాటర్ బాడీల భూముల సేకరణకు, అంతర శాఖా భూ బదలాయింపులు, ప్రస్తుతం పంట సాగులో ఉన్నభూముల సేకరణకు గడుపు పెంపు తదితర అంశాలకు అవసరమైన అనుమతులు జారీ చేస్తామని చీఫ్‌సెక్రటరీ తెలియజేసారు.

## సెకండ్ హ్యాండ్ వాహన డీలర్లు, ఫైనాన్షియర్లతో సమావేశం

### ఉప రవాణా కమీషనర్ రాజ రత్నం



విశాఖ సిటీః గురువారం ఉప రవాణా కమీషనర్ వారి కార్యాలయంలో సెకెండ్ హ్యాండ్ వాహనములు అమ్మే డీలర్ల మరియు, ఫైనాన్సియర్లతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశములో ఉప రవాణా కమీషనర్ రాజ రత్నం మాట్లాడుతూ డీలర్ల మరియు ఫైనాన్సియర్ వద్ద గల సెకెండ్ హ్యాండ్ వాహనములు వాహన యజమాని లేక వారి వద్ద ఉండిపోయిన వాహనముల యొక్క పనులు అనగా వాహన యజమాని పేరు బదిలీ, ఫైనాన్స్ రద్దు, ఫైనాన్స్ నమోదు కొరకు, క్లియరెన్స్ సర్టిఫికెట్లు ఇతర పనులకు 3 టైర్ సాఫ్ట్ వేర్‌లో చేసుకొనుటకు రవాణా కమీషనర్, వారు తేదీలు 28.02.2020 నుండి 07.03.2020 వరకు అవకాశం కల్పించియున్నారని. ఈ అవకాశం పైన తెల్పిన తేదీలలో మాత్రమే అందుబాటులో ఉంటుందని, ఈ అవకాశాన్ని అందరు డీలర్లు మరియు ఫైనాన్సియర్ల సద్వినియోగం చేసుకోవలెనని తెలియజేశారు మరియు వారికున్న సందేహాలను నివృతి చేశారు.

## ఢిల్లీ ఘర్షణలపై స్పందించిన ఆరెస్సెస్

నాగ్‌పూర్ : దేశ రాజధాని ఢిల్లీలో హింసాత్మక ఘటనలపై ఆరెస్సెస్ జనరల్ సెక్రటరీ సురేశ్ భయ్యాజీ జోషి స్పందించారు. ఢిల్లీలో శాంతియుత పరిస్థితులు పునరుద్ధరించబడ్డాయని నిర్ధారించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. గురువారం జోషి మీడియాతో మాట్లాడుతూ.. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే అధికారం ఎవరికి లేదని తెలిపారు.

# ఉత్కంఠపోరులో భారత్‌దే విజయం

## ఆఖరివరకూ పోరాడిన కివీస్.. సెమీ ఫైనల్‌కు భారత్



మెల్‌బోర్న్: మహిళల టీ-20 ప్రపంచకప్‌లో న్యూజిలాండ్ మహిళ జట్టు తొలి పరాజయాన్ని చవిచూసింది. జంక్షన్ ఓవెల్ వేదికగా భారత్‌తో జరిగిన ఉత్కంఠపోరులో కివీస్ జట్టు స్వల్ప తేడాతో పరాజయం పాలైంది. ఆల్ రౌండర్ అమిలియా కెర్ర్ జట్టుకు విజయాన్ని అందించేందుకు ఆఖరి బంతి వరకూ పోరాడిన ఫలితం భారత్‌కు అనుకూలంగానే వచ్చింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి.. 133 పరుగులు చేసింది.

ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన కివీస్ పవర్‌ప్లే ముగిసే సమయానికే రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లోపడింది. స్కోర్ సాధించేందుకు కివీస్ అమ్మాయిలు ఎంత కష్టపడినా.. భారత బౌలర్లు ఏ మాత్రం అవకాశం ఇవ్వకుండా బౌలింగ్ చేశారు. కట్టుదిట్టమైన బౌలింగ్‌తో ప్రత్యర్థిని కట్టడి చేశారు. అయితే 90 పరుగుల వద్ద ఐదు వికెట్లు కోల్పోయిన జట్టుకు అమిలియా కెర్ర్ అండగా నిలిచింది. జట్టుకు విజయాన్ని అందించేందుకు అన్ని విధాలుగా ప్రయత్నించింది.

19 బంతుల్లో 6 ఫోర్లతో 34 పరుగులు చేసింది. పూనమ్ యాదవ్ వేసిన 19వ ఓవర్‌లో నాలుగు ఫోర్లు, రెండు పరుగులతో 18 పరుగులు చేసి జట్టును దాదాపు విజయానికి చేరువ చేసింది. కానీ, చివరి ఓవర్‌లో మాత్రం జట్టుకు విజయాన్ని అందించలేకపోయింది. కెర్ర్ తీవ్రంగా పోరాడినప్పటికీ న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 129 పరుగులు చేయడంతో భారత్ ఈ మ్యాచ్‌లో 4 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ విజయంతో భారత్ సెమీఫైనల్‌కి అర్హత సాధించింది.









## ఆలయం వద్ద బయటపడిన బంగారు నాణేలు



తిరుచిరాపల్లి : కేరళలోని పురాతన ఆలయంలో బంగారు నాణేలు లభ్యమయ్యాయి. తిరువనంతపురంలోని జంబూకేశ్వర్ ఆలయం వద్ద బుధవారం తవ్వకాలు చేపట్టగా ఏడడుగుల లోపల ఓ నౌకలో 1.7 కిలోల బరువున్న 505 బంగారు నాణేలు లభించాయి. వీటిలో 504 చిన్న నాణేలు కాగా, ఒక పెద్ద నాణెం ఉందని ఆలయ వర్గాలు తెలిపాయి. అరబిక్ భాషలో ముద్రితమైన అక్షరాలున్న ఈ నాణేలు 100 నుంచి 1200 శతాబ్దానికి చెందినవని భావిస్తున్నారు. నౌకలో దాచిన ఈ నాణేలను తాము గుర్తించామని అధికారులు చెబుతున్నారు. బంగారు నాణేలు సహా నౌకను పోలీసులకు అప్పగించామని ఎండోమెంట్ అధికారులు తెలిపారు.

చదవండి.. చదివించండి..
విజయభాను

## బినామీ ఆస్తులు కాపాడుకోవటానికే ఆరాటం

### లోకేష్‌లో చైతన్యం తీసుకురండి

### బాబు యాత్రపై వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అంబటి రాంబాబు విమర్శ

అమరావతి : ప్రజలను రెచ్చగొట్టి రాష్ట్రంలో గందరగోళం సృష్టించాలని ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు కుట్రలు పన్నుతున్నారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అంబటి రాంబాబు విమర్శించారు. తన బినామీ ఆస్తులను కాపాడుకోవడం కోసమే ఆయన ఆరాటపడుతున్నారని మండిపడ్డారు. ఉత్తరాంధ్ర పర్యటన సందర్భంగా చంద్రబాబును విశాఖవాసులు అడ్డుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులపై చంద్రబాబుతో సహా టీడీపీ నేతలు ఆరోపణలకు దిగారు. వీటిపై స్పందించిన అంబటి.. గురువారం మీడియాతో మాట్లాడారు. శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకుని పోలీసులు ఆయన్ని అడ్డుకున్నారని వివరించారు. శాంతి భద్రతలను కాపాడాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని.. వారు వ్యవహరించిన తీరు సరైనదేనని అన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలు శాంతికాముకులుగా అంబటి అభివర్ణించారు. ఉత్తరాంధ్ర నాశనం చేస్తానంటే స్వాగతిస్తారా..?

అమరావతిలో మాత్రమే రాజధాని ఉండాలని చంద్రబాబు అంటున్నారు.. కానీ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలన్నదే మా లక్ష్యం అని అంబటి స్పష్టం చేశారు. చంద్రబాబు ఉత్తరాంధ్ర ద్రోహి. వికేంద్రీకరణకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్న చంద్రబాబు నేడు ప్రజాగ్రహాన్ని చవిచూశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి.. బాబు కుళ్లుబుద్ధికి మధ్య పోరాటం జరుగుతోంది. వైజాగ్ వెళ్లి అమరావతి జిందాబాద్ అంటూ రెచ్చగొడుతున్నారు. ఉత్తరాంధ్రలో రాజధాని వద్దని చెపితే చంద్రబాబును మేళా తాలతో స్వాగతిస్తారా..? ఉత్తరాంధ్ర నాశనం చేస్తానంటే అక్కడ ప్రజలు స్వాగతిస్తారా..? చంద్రబాబును ఉత్తరాంధ్ర ప్రజలు వెనక్కి పంపేశారు. అమరావతి రాజుగారు ఉత్తరాంధ్ర మీద దండయాత్రకు వెళ్లి నట్లు చంద్రబాబు వెళ్లారు. గతంలో హోదా కోసం కొవ్వొత్తుల ర్యాలికి వెళ్తే ఎయిర్ పోర్ట్ నుంచి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని బయటకు రానివ్వలేదు. వైఎస్ జగన్‌కు స్వాగతం పలికేందుకు ప్రజలు వస్తే రన్‌వే మీద అడ్డుకున్న విషయాన్ని మర్చిపోవద్దు.

**లోకేష్‌లో చైతన్యం తీసుకురండి..**

అధికారంలో ఉన్నప్పుడు ఒక విధంగా లేనప్పుడు మరో విధంగా చంద్రబాబు మాట్లాడుతున్నారు. ప్రాంతీయ విబేధాలు సృష్టించాలని చంద్రబాబు చూస్తున్నారు. ఉత్తరాంధ్రలో ఉన్మాద చర్యలకు చంద్రబాబు పాల్పడ్డారు. రాష్ట్రంలో చైతన్య యాత్రకు బదులు.. ముందు లోకేష్‌లో చైతన్యం తీసుకురండి. వైజాగ్ ఎమ్మెల్యేలతో పాటు ప్రజలు కూడా పరిపాలన రాజధానికి ఆమోదం తెలిపారు. రాష్ట్రంలో ఏం జరిగినా పులివెందుల నుంచి వచ్చారని టీడీపీ నేతలు అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. కాపుల ఉద్యమ సమయంలో కూడా పులివెందుల నుంచి రౌడీలు వచ్చారని అసత్య ప్రచారం చేశారని మండిపడ్డారు.

# సిట్ బృందం పర్యటన



భీమునిపట్నం: భీమిలి మండలం కాపులుప్పాడ, చేపలుప్పాడ, రామయోగి అగ్రహారం, ప్రాంతాలలో గురువారం సిట్ 2020 చైర్మన్ విజయ్ కుమార్, వివాదాస్పద స్థలాలను పరిశీలించారు వీటిలో చేపలుప్పాడ ప్రాంతంలో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి నిర్మించిన కట్టడాలను సిట్ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపలుప్పాడ సర్వే నెంబర్ 35 లో గెడ్డ ని ఆక్రమించిన వారికి ముందుగా నోటీసులు జారీ చేసి తరువాత ఆక్రమణలను తొలగించాలని అదేవిధంగా గెడ్డ ప్రాంతం కావడంతో ఇక్కడ అడ్డంగా ఉన్న చెత్తను తొలగించాలని తాసిల్దార్ వెంకట ఈశ్వరరావుకు తెలియజేశారు. ఇందులో సిట్ సభ్యులు రిటైర్డ్ జడ్జి టి భాస్కర్ రిటైర్డ్ ఐఏఎస్ వైవీ అనురాధ విఆర్ఓ అప్పారావు, మండల సర్వేర్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లర్లలో నా పార్టీ నేతలుంటే రెండింతల శిక్ష వేయండి



న్యూఢిల్లీ : ఢిల్లీ అల్లర్లలో ఆప్ నేత తాహీర్ హుస్సేన్ పాత్ర ఉందన్న ఆరోపణలపై ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ గురువారం స్పందించారు. ఢిల్లీలో జరిగిన అల్లర్లలో ఎవరి హస్తమున్నా వారిని కఠినంగా శిక్షించాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. హింస, అల్లర్లను ఆధారంగా నడుస్తున్న రాజకీయాలకు స్వస్తి పలకాలని ఆయన ఆకాంక్షించారు. అల్లర్లలో ఏ రాజకీయ పార్టీ నేతలున్నా వారిని కఠినంగా శిక్షించాల్సిందేనని, ఒకవేళ ఆప్ నేత అల్లర్లలో ఉన్నట్లు తేలితే ఆయనకు రెండింతల శిక్ష వేయండని వ్యాఖ్యానించారు. మరోవైపు అల్లర్ల కారణంగా దెబ్బతిన్న వారికి కేజ్రీవాల్ ప్రభుత్వం పరిహారం ప్రకటించడంతో పాటు బాధిత కుటుంబాలకు పునరావాసం కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఫరిస్తే పథకం కింద బాధితులకు ఆహార పదార్థాలతో పాటు నిత్యావసర వస్తువులు కూడా ఇస్తామని ఆయన ప్రకటించారు. ఢిల్లీ అల్లర్లలో 35 మరణించగా, 200 మంది గాయపడ్డారని, వారందరికీ ప్రైవేట్ ఆసుపత్రిలో ఉచిత వైద్యసాయం అందిస్తామని కేజ్రీవాల్ ప్రకటించారు.

## ఎన్‌కౌంటర్ చేసినా వెనక్కి తగ్గను

- ఎట్టి పరిస్థితుల్లోనూ యాత్ర కొనసాగిస్తా
- టీడీపీ అధినేత చంద్రబాబు



విశాఖ: ఉత్తరాంధ్రలో ప్రజా చైతన్య యాత్రను వైసీపీ శ్రేణులు అడ్డుకోవడంపై టీడీపీ అధినేత చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ దుర్మార్గంగా తన యాత్రను అడ్డుకుంటుంటే.. పోలీసులు దానికి వత్తాసు పలుకుతున్నారని చంద్రబాబు ధ్వజమెత్తారు. ప్రజల కష్టాలు వినేందుకు విశాఖలో పర్యటించి తీరుతానని చంద్రబాబు ప్రకటించారు.

పోలీసులు అనుమతి ఉన్నా యాత్ర కూడా సాగని పరిస్థితి ఉందంటే... ఏపీలో పరిస్థితి ఎంత భయానకంగా ఉందో అర్థమవుతుందన్నారు. ఇది శాంతి భద్రతల వైఫల్యం కాదా?, పోలీసులు ఏం సమాధానం చెబుతారు?, ఇవాళ ఎంత సమయమైనా.. విశాఖలో పర్యటన కొనసాగించి తీరుతా. ఎయిర్‌పోర్టు ముందు వైసీపీ గూండాలు గుమికూడితే.. ఏమీ చేయలేక పోలీసులు చేతులెత్తేస్తారా?, ఎట్టి పరిస్థితుల్లోనూ యాత్ర కొనసాగిస్తా. నన్ను ఎన్‌కౌంటర్ చేసినా వెనక్కి తగ్గను అని చంద్రబాబు హెచ్చరించారు.

వైసీపీ నేతలు దుర్మార్గంగా ప్రవర్తిస్తున్నారని చంద్రబాబు మండిపడ్డారు. పర్మిషన్ తీసుకున్నా అడ్డుకుంటున్నారన్నారు. వైసీపీ నేతలు డబ్బులిచ్చి మనుషుల్ని తీసుకొచ్చి.. మాపై కోడిగుడ్లు, చెప్పులు, రాళ్లు వేశారని ధ్వజమెత్తారు. విశాఖ ప్రశాంతమైన నగరం.. ప్రజలు శాంతి కోరుకుంటున్నారని తెలిపారు. ప్రశాంత విశాఖ నగరాన్ని అశాంతి మయం చేయాలనుకుంటున్నారని వ్యాఖ్యానించారు. వైసీపీ నేతలు భూములు కబ్జా చేస్తున్నారు, దౌర్జన్యాలకు దిగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

జనం కష్టాలు తెలుసుకునేందుకు వచ్చా.. నన్ను అడ్డుకుంటారా?, నన్ను ఏ చట్టం కింద వెళ్లిపోవాలంటున్నారు?, అరెస్ట్ చేయాలనుకుంటే నోటీసు ఇవ్వాలి. ఎమ్మెల్యేలను బెదిరించడం మంచి పద్ధతి కాదు. 14 ఏళ్లు సీఎంగా పనిచేసిన నన్ను అడ్డుకున్నారంటే.. ఇక సామాన్యుడి పరిస్థితి ఏంటి?, నేను జనంతో మాట్లాడితే వీళ్ల బండారం బయటపడుతుంది.

డబ్బులిచ్చి జనాల్ని తెచ్చి నాపై దాడి చేయాలని చూస్తున్నారు అని చంద్రబాబు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

## టీడీపీ దుష్ప్రచారాన్ని పట్టించుకోం..

### మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి



విజయవాడ: రాష్ట్రంలో కొత్త పారిశ్రామిక పాలసీని సిద్ధం చేశామని మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి వెల్లడించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మార్చిలో కొత్త పాలసీని ప్రకటిస్తామని పేర్కొన్నారు. చంద్రబాబు హయాంలో వదిలేసిన పరిశ్రమలను కూడా తెస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిశ్రమలను రాష్ట్రానికి తెచ్చేందుకు మంచి పాలసీని రూపొందించారని తెలిపారు. పరిశ్రమలు వెళ్లిపోతున్నాయని టీడీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని పట్టించుకునేది లేదన్నారు. ప్రభుత్వం తమకు సహకరిస్తుందని కియా మోటార్స్ చాలా స్పష్టంగా చెప్పిందని ఆయన వివరించారు.

**విశాఖలో 50 వేల ఐటీ ఉద్యోగాలు..**

పరిశ్రమలకు ఉన్న ప్రతి సమస్య పరిష్కరించి పెట్టుబడులు పెట్టిస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఏడాది ఒక్క విశాఖలోనే 50 వేల ఐటీ ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు. ఎలక్ట్రానిక్స్ రంగంలో 50 వేల ఉద్యోగాలు కల్పిస్తామని తెలిపారు. పరిశ్రమల కోసం అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. మూడు పోర్టులను ఏర్పాటు చేయాలని సీఎం నిర్ణయించారని వెల్లడించారు. పరిశ్రమలకు దేశంలో ఎక్కడా లేనివిధంగా 75 శాతం స్కిల్ మాన్‌పవర్‌ను ఇస్తున్నామని తెలిపారు. సులభంగా పెట్టుబడులు పెట్టేందుకు సంస్కరణలు తీసుకొస్తున్నామని గౌతమ్ రెడ్డి పేర్కొన్నారు.



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com